## రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలి





# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd


## యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం కోసం స్థల పరిశీలన





Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna


హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 181 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- శనివారం 28 జూన్ 2025




# పివి సంస్కరణలే దేశాన్ని బలోపేతం చేశాయి

- జయంతి సందర్భంగా స్మరించుకున్న సిఎం రేవంత్

**హైదరాబాద్,జూన్ 27(పీసీడబ్ల్యూ న్యూస్):** మాజీ ప్రధానమంత్రి, బహుభాషా కోవిదుడు, రచయిత, ఆర్థిక సంస్కరణల పితామహుడు, భారతరత్న పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా ఆయనను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్మరించుకున్నారు. ప్రధానిగా విప్లవాత్మక సంస్కరణలు తీసుకువచ్చి దేశాన్ని ప్రగతి పథంలో నడిపించడంలోనూ, అన్ని రంగాల్లో ఆర్థిక సంస్కరణలతో దేశ ప్రగతిని పరుగులు పెట్టించిన ఘనత పీవీ నరసింహారావుకు దక్కుతుందని ముఖ్యమంత్రి కొనియాడారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. నాడు పీవీ చేపట్టిన ఆర్థిక సంస్కరణలే నేడు భారత్ 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదిగేందుకు దోహదపడుతున్నాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొనియాడారు. విద్యా వ్యవస్థలో వినూత్న విధానాలు ప్రవేశ పెట్టారని, నవోదయ విద్యాలయాలు పీవీ మిగతావి 2లో



# 2029 పోలీస్ క్రీడల ఆతిథ్య దేశంగా భారత్

☛అహ్మదాద్ వేదికగా క్రీడా పోటీల నిర్వహణ ☛వివరాలు వెల్లడించిన హోంమంత్రి అమిత్ షా

**న్యూఢిల్లీ,జూన్ 27(పీసీడబ్ల్యూ న్యూస్):** ప్రపంచ పోలీసు క్రీడల ఆతిథ్య దేశంగా భారత్ ఎంపికైంది. ప్రతిష్టాత్మకమైన 2029 ప్రపంచ పోలీస్, అగ్నిమాపక క్రీడలకు అహ్మదాబాద్ వేదిక కానుంది. ఈ క్రీడలకు ఆతిథ్య దేశంగా భారత్ ఎంపికైనట్టు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తెలిపారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్ వేదికగా ఈ క్రీడలు నిర్వహించనున్నట్టు మిగతావి 2లో

# హుస్నాబాద్‌లో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

- అభివృద్ధికి కేంద్రమంత్రి సహకారం అందించాలి
- ఒకేరోజు కార్యక్రమంలో నలుగురు మంత్రుల హాజరు
- ప్రజాప్రభుత్వం అభివృద్ధికి కట్టుబడి ఉందని వెల్లడి



**సిద్దిపేట,జూన్ 27(పీసీడబ్ల్యూ న్యూస్):** హుస్నాబాద్‌ను అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని.. ప్రభుత్వం అన్ని రకాలుగా సహకరిస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. హుస్నాబాద్‌లో పలు అభివృద్ధి పనులకు మంత్రులు శంకుస్థాపన చేశారు. అక్కన్నపేట నుంచి జనగాం వరకు నాలుగు లైన్‌ల రోడ్డు త్వరలోనే వస్తుందని మంత్రి పొన్నం అన్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ హుస్నాబాద్ అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. ఎల్లమ్మ చెరువు అభివృద్ధి , ఇంజనీరింగ్ కాలేజ్, టూరిజ్ ప్రాజెక్టులు మిగతావి 2లో



# ఆదివాసీల సంక్షేమంలో రాజీలేదు

- మావోయిస్టుల లేఖపై స్పందించిన సీతక్క


**ములుగు,జూన్ 27(పీసీడబ్ల్యూ న్యూస్):** ఆదివాసీల ప ట్ల తన చిత్తశుద్ధిని శంకించాల్సిన పనిలేదని మంత్రి సీతక్క అన్నారు. ఆదివాసీల జోలికి వెళ్లవద్దని అటవీశాఖ అధికారులకు మంత్రి కొండా సురేఖతోపాటు తానూ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామన్నారు.ఆదివాసీల వ్యవహారంలో మావోయిస్టులు తనకు సంధించిన లేఖపై తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క స్పందించారు. తన మూలాలను తానెప్పుడు మరిచిపోలేదన్నారు. శుక్రవారం ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ములుగులో మంత్రి సీతక్క విలేకర్లతో మిగతావి 2లో

# నిన్న జూరాల..నేడు మంజీర

- సర్కార్ అసమర్థతకు నిదర్శనం
- మాజీ మంత్రి కెటిఆర్ విమర్శలు



**హైదరాబాద్,27(పీసీడబ్ల్యూ న్యూస్):** జంట నగరాలకు మంచినీరు అందించే మంజీరా బ్యారేజీని కూడా ప్రమాదంలో పడేయడం అత్యంత ఆందోళనకరం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ సర్కారు చేతకాని తనంతో జూరాల ప్రాజెక్టును డేంజర్‌లోకి నెట్టిన సంఘటనకు 24 గంటలు గడవకముందే ఈ ఘటన చోటు చేసుకోవడం అసమర్థ పాలనకు నిదర్శనమని అన్నారు. సాగు, తాగునీటి ప్రాజె క్టుల నిర్వహణ, పర్యవేక్షణలో సీఎం రేవంత్ ఘోర వైఫల్యం వల్లే వరుసగా నిన్న జూరాల ప్రాజెక్టుకు, నేడు మంజీరా బ్యారేజీకి డేంజర్ బెల్స్ మోగుతున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. స్టేట్ డ్యామ్ సేఫ్టీ ఆర్గనైజేషన్ (ఎస్డీఎస్ఓ) నిపుణుల బృందం గత మార్చి 22న బ్యారేజీని సందర్శించి సమర్పించిన నివేదికను మిగతావి 2లో



# అన్నపూర్ణ పేరు మార్చడం దుర్మార్గం

- క్యాంటీన్ల పేరు మార్పుపై బండి ఆగ్రహం

**హైదరాబాద్,జూన్ 27(పీసీడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో అన్నపూర్ణ క్యాంటీన్ల ద్వారా రూ.5కే భోజనం అందిస్తున్న సంగతి తెలిసిందే. ఈ అన్నపూర్ణ క్యాంటీన్ల పేరు మార్పుపై కేంద్రమంత్రి బండి సంజయ్ ' ఎక్స్' వేదికగా ఫైర్ అయ్యారు. తెలంగాణలో మార్పు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ 18 నెలల్లో కేవలం పేర్లను మాత్రమే మార్చిందని ఎద్దేవా చేశారు. విశ్వవిద్యాలయాలు, ఆసుపత్రులు, అవార్డుల పేర్లు, నీటిపారుదల ప్రాజెక్టులు, ఫ్లై ఓవర్ల పేర్లు, గృహ నిర్మాణ పథకం, వ్యవసాయ రుణ ప్రోత్సాహకాలు, హరితహారం, అధికారిక నివాసం, తెలంగాణ తల్లి విగ్రహాలను మార్చారని మండిపడ్డారు. మిగతావి 2లో

# రాజ్యాంగ పీఠికలో 'లౌకిక', 'సోషలిస్ట్' పదాల తొలగింపు వ్యవహారం

☛ఆర్ఎస్ఎస్ నేత వ్యాఖ్యలతో ముసుగు తొలగిందన్న రాహుల్



**న్యూఢిల్లీ,జూన్ 27(పీసీడబ్ల్యూ న్యూస్):** రాజ్యాంగ పీఠికలో 'లౌకిక', 'సోషలిస్ట్' పదాలను తీసేయాలని ఆర్ఎస్ఎస్ నేత దత్తాత్రేయ హోసబాలే చేసిన వ్యాఖ్యలు కొత్త వివాదానికి కారణమయ్యాయి. బీజేపీ సైద్దాంతిక గురువు ఆర్ఎస్ఎస్ ఈ పదాలను కొనసాగించడంపై చర్చకు పిలుపునిచ్చిన తర్వాత ప్రతిపక్షాల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ వివాదంపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ స్పందించారు. 'ఆర్ఎస్ఎస్ ముసుగు మళ్లీ తొలగిపోయింది.' అని రాహుల్ గాంధీ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. 'రాజ్యాంగం వారికి కోపం తెప్పిస్తుంది ఎందుకంటే అది సమానత్వం, లౌకికవాదం మరియు న్యాయం గురించి మాట్లాడుతుంది. రాజ్యాంగాన్ని కోరుకోవడం లేదు? వారికి మనుస్మృతి కావాలి.' అని ట్వీట్ చేశారు. 'వారు అణగారిన మరియు పేదల హక్కులను తొలగించి వారిని మళ్ళీ బానిసలుగా చేసుకోవడమే లక్ష్యంగా మిగతావి 2లో

# మూడు రాష్ట్రాలకు బిజెపి పర్యవేక్షకులు

- సంస్థాగత ఎన్నికల నిర్వహణ బాధ్యతలు



**న్యూఢిల్లీ,జూన్ 27(పీసీడబ్ల్యూ న్యూస్):** మూడు రాష్ట్రాల్లో పార్టీ సంస్థాగత ఎన్నికల పర్యవేక్షణకు రాష్ట్ర ఎన్నికల అధికారులను బీజేపీ శుక్రవారంనాడు నియమించింది. మహారాష్ట్ర, ఉత్తరాఖండ్, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలకు ఈ నియామకాలు జరిపింది. కేంద్ర మంత్రులు కిరణ్ రిజిజు మహారాష్ట్రకు, హర్ష్ మల్హోత్రా ఉత్తరాఖండ్‌కు, కేంద్ర మాజీ మంత్రి రవిశంకర్ ప్రసాద్ పశ్చిమబెంగాల్‌కు రాష్ట్ర ఎన్నికల అధికారులుగా నియమితు లయ్యారు. మూడు రాష్ట్రాల్లో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, జాతీయ మండలి సభ్యుల ఎన్నికలకు కేంద్రం తరఫు ఇన్‌చార్జులుగా వీరు వ్యవహరిస్తారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా మిగతావి 2లో

# తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు

# ఫోన్ ట్యాపింగ్ కేసు..

- ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి వాంగ్మూలం రికార్డు

# హుస్నాబాద్‌లో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

(మొదటి పేజీ తరువాయి)

ఇలా ఎన్నో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని వెల్లడించారు. శుక్రవారం హుస్నాబాద్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రులు దామోదర రాజనర్సింహ, తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. అనంతరం భారీ బహిరంగ సభలో మంత్రులు ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. 'రెండు సంవత్సరాల కింద ఇదే వేదిక మీద బడి పండగ జరిగింది. అప్పుడు ప్రజాపాలన ప్రభుత్వం అధికారంలో లేదు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, జిల్లా మంత్రి శ్రీధర్ బాబు , కేబినెట్ మంత్రుల సహకారంతో శాతవాహన యూనివర్సిటీలో ఇంజనీరింగ్ కాలేజ్ తరగతులు ఈ సంవత్సరం నుంచి ప్రారంభం అవుతున్నాయి. రూ.82.00 కోట్లతో 150 పడకల ఆరోగ్య కేంద్రాన్ని శంకుస్థాపన చేశాం. రూ.77.20 కోట్లతో రాజీవ్ రహదారి కొత్తపల్లి నుంచి హుస్నాబాద్ వరకు రెండు వరుసల రహదారుల నుంచి నాలుగు వరుసల రహదారికి ఫేజ్ 2కు శంకుస్థాపన చేశాం. నూతనంగా 11.50 కోట్లతో నూతనంగా నిర్మించిన 50 పడకల మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించాం. ఫేజ్ 1 త్వరలోనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశాం. గౌరవెల్లి ప్రాజెక్ట్ కాలువల పనులు జరుగుతున్నాయి. నన్ను గెలిపించిన హుస్నాబాద్ ప్రజల గౌరవాన్ని పెంచుతా. హుస్నాబాద్‌ని అభివృద్ధి అన్నిరంగాల్లో ముందుంచుతా. ఇక్కడికి వచ్చిన మంత్రులు హుస్నాబాద్ అభివృద్ధికి అభయం ఇవ్వాలి. కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వంలో పంట పెట్టుబడి సహాయం, ఇందిరమ్మ ఇళ్లు, సన్నవడ్లకు రూ.500 బోనస్ ,రుణమాఫీ, ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం ఇలా ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తున్నాం' అని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. హుస్నాబాద్‌లో మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రం ప్రారంభించామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. 250 పడకల ఆస్పత్రి, కొత్తపల్లి నుంచి హుస్నాబాద్ వరకు నాలుగు లైన్ల రోడ్డుకు శంకుస్థాపన చేశామని అన్నారు. పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్‌ను అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు. తెలంగాణ వస్తే గౌరవెల్లి ప్రాజెక్ట్ వస్తుందని హుస్నాబాద్ అభివృద్ధి జరుగుతుందని ఆనాడే పొన్నం ప్రభాకర్ తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పని చేశారని గుర్తుచేశారు. రూ.77 కోట్లతో హుస్నాబాద్ నుంచి సుందరగిరి వరకు ఫేజ్-2 కింద రెండు రోజుల్లో పనులు ప్రారంభిస్తామని వెల్లడించారు. 'సుందరగిరి నుంచి కొత్తపల్లి వరకు రూ.80 కోట్లతో నాలుగు వరుసల రహదారి వారం రోజుల్లో మంజూరు అవుతుంది.. దానికి పది రోజుల్లో పనులు ప్రారంభం అవుతాయి. 9 రోజుల్లో రూ.9 వేల కోట్లు రైతుభరోసా కింద పంట పెట్టుబడి సహాయం అందించాం. ఉద్యోగులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో మొదటి తేదీన జీతాలు ఇస్తున్నాం. రూ.21 వేల కోట్లు రైతు రుణమాఫీ చేశాం. గత కేసీఆర్ ప్రభుత్వం ఒక్క డబుల్ బెడ్ రూం ఇవ్వలేదు.. ఒక్క ప్రాజెక్ట్ నిర్మించలేదు. గత ప్రభుత్వం పదేళ్లలో గౌరవెల్లి ఎందుకు పూర్తి చేయలేదు. దాదాపు 15 కిలోమీటర్లు ర్యాలీ చేసిన మీకు ధన్యవాదాలు. గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తి చేయడం కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో మాట్లాడం.. ఫారెస్ట్ అనుమతులు అయిపోయాయి... కాలువల పనులు వేగంగా జరుగుతున్నాయి. బండి సంజయ్ హుస్నాబాద్‌లో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలకు హాజరుకాలేకపోతున్నానని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి బండి సంజయ్ సహకరిస్తారని ఆశిస్తున్నాం' అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు. హుస్నాబాద్‌ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడానికి అండగా ఉంటామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. తమ ప్రభుత్వం తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరుస్తుందని అన్నారు. రహదారులు, గౌరవెల్లి ప్రాజెక్ట్ లాంటివి ,ఇందిరమ్మ ఇళ్లు , ఎన్నికల కోసం బీఆర్ఎస్ హయాంలో వదిలేసిన ప్రతి పనిని పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఎన్నో ప్రాజెక్టులు ఉన్న జిల్లా ఇక్కడికి ఇన్‌చార్జి మంత్రిగా వచ్చానని తెలిపారు. తమ ప్రభుత్వానికి ఇబ్బంది అయిన నిన్నటి వరకు రూ.40 వేల కోట్లు రైతులకు ఇచ్చామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. 'వ్యవసాయం కోసం లక్ష కోట్లు ఖర్చు చేశాం. అధికారం కోల్పోయిన వారు మమ్మల్ని విమర్శిస్తే అర్థం లేదు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన పొరపాట్లను సరిదిద్దుతున్నాం. రాబోయే కొద్ది రోజుల్లోనే ఈ జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభిస్తాం. ఎకరాకు లక్ష రూపాయల దిగుబడి వచ్చే పంట ఆయిల్ ఫామ్. కోతులకు వర్షాలకు నష్టం జరిగే పంట కాదు. తెలంగాణ భూములు ఎడారి భూములు కాదు అన్ని పంటలు పండే పుణ్యభూమి దక్కన్ పీఠభూమి. ఆయిల్ ఫామ్ ఎకరాకు రూ.50 వేలు అంతర పంటలకు డబ్బులు ఇస్తున్నాం.ఆయిల్ ఫామ్‌కి దిగుబడి వచ్చేలా చేస్తాం. హార్టికల్చర్ పంటలు పండించండి.. మా ప్రభుత్వం మద్దతు ధర ఇస్తుంది. పొన్నం ప్రభాకర్ అందరిని శాసించే మంత్రి. పొన్నంకు కేంద్ర పెద్దలతో మంచి సత్సంబంధాలు ఉన్నాయి. హాస్పిటల్, ఇంజనీరింగ్ కాలేజ్, గౌరవెల్లి ప్రాజెక్టులు మాత్రమే కాదు. ఇక్కడి ప్రజలు అడిగిన పనులు మూడేళ్లలో పూర్తి చేస్తాం. మంత్రి పొన్నం బడుగు వర్గాలకు ఆదర్శంగా ఉంటారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

## ఆదివాసీల సంక్షేమంలో రాజీలేదు

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ.. జీవో 49ను తాను వ్యతిరేకించానని గుర్తు చేశారు. మంత్రిగా ఉండి తమ పార్టీ ఎంపీ, ఎమ్మెల్యేలతో సమావేశం పెట్టానని వివరించారు. ఆ క్రమంలో కొందరు రాజకీయ నాయకుల ప్రోద్బలంతో ఒకరిద్దరు అటవీశాఖ అధికారులు తప్పా.. ఎవరూ ఆదివాసీల జోలికి వెళ్లడం లేదని మంత్రి సీతక్క వివరణ ఇచ్చారు. అయితే ఎవరు మాట్లాడినా నిజాలు మాట్లాడాలంటూ మావోయిస్టులకు ఆమె పరోక్షంగా సూచించారు. ఆదివాసీల వ్యవహారంపై శుక్రవారం ఉదయం మంత్రి సీతక్కకు మావోయిస్టులు లేఖ రాశారు. ఈ లేఖలో వారు ఏమన్నారంటే.. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో కీలక మంత్రిగా పని చేస్తున్న మాజీ మావోయిస్టు సీతక్క. ఆదివాసీల హక్కుల గురించి కనీసం పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్రంలో ఆదివాసీల హక్కులకు పూర్తి బాధ్యత మంత్రి సీతక్కదేనని స్పష్టం చేశారు. జీవో నెంబర్ 49తో కుమురం భీమ్ జిల్లాలోని 339 ఆదివాసీ గ్రామాలను ఖాళీ చేయించాలని ప్రభుత్వం చూస్తోందని మండిపడ్డారు. జీవో 49 కారణంగా రాష్ట్రంలో మూడు జిల్లాలు కనుమరుగవుతున్నాయంటూ ఆందోళన వ్యక్తం చేశారు. కార్పొరేట్ శక్తులకు దోచిపె÷-టటెందుకే జీవో నెం. 49 తీసుకువచ్చారంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ఈ జీవోను వెంటనే రద్దు చేయాలంటూ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాగా, ఈ లేఖపై మంత్రి సీతక్క వెంటనే స్పందించి వివరణ ఇచ్చారు.

## నిన్న జూరాల..నేడు మంజీర

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం నిర్లక్ష్యంగా పక్కనపెట్టడం క్షమించరాని నేరం. మేడిగడ్డ బ్యారేజీ వద్ద కూడా చరిత్రలో లేనంత వరద రావడంతో రెండు పిల్లర్లకు పగుళ్లు వచ్చిన తరహాలోనే, ఇప్పుడు మంజీరాపై కూడా వరద ఒత్తిడి పెరిగి దిగువ భాగంలో పిల్లర్లకు పగుళ్లు రావడం, ఆప్రాన్ కొట్టుకుపోవడం, స్పెల్ వేలోని భాగాలు కూడా దెబ్బతిన్నట్టు ఎస్డీఎస్‌ఏ నివేదిక గుర్తించినా ముఖ్యమంత్రి మొద్దునిద్ర వీడకపోవడం మరో దుర్మార్గం అని కేటీఆర్ మండిపడ్డారు. నిన్నటిదాకా ఎన్డీఎస్‌ఏ నివేదిక చెప్పినా మేడిగడ్డ బ్యారేజీని రిపేర్ చేయక పోవడం, నేడు ఎస్డీఎస్‌ఓ నివేదిక అందినప్పటికీ మంజీరా బ్యారేజీ మరమ్మత్తులు చేపట్టకపోవడం.. ఈ కాంగ్రెస్ సర్కారు అలసత్వానికే కాదు.. దుర్మార్గపు వైఖరికి ప్రత్యక్ష నిదర్శనం అని నిప్పులు చెరిగారు కేటీఆర్. రానున్న రోజుల్లో పైనుంచి మంజీరాలో వరద ఉధృతి పెరిగితే మరింత కోతకు గురై చివరికి డ్యామ్‌ను కూడా ప్రమాదంలోకి నెట్టే పరిస్థితి తలెత్తవచ్చని నిపుణులు అంచనా వేస్తున్న క్రమంలో ఇకనైనా ఈ చిల్లర రాజకీయాలు మాని అటు మేడిగడ్డ బ్యారేజీని, ఇటు మంజీరా బ్యారేజీని వెంటనే రిపేర్ చేయాల్సిన బాధ్యత ముఖ్యమంత్రిపై, కాంగ్రెస్ సర్కారుపై ఉందని కేటీఆర్ అన్నారు. బ్యారేజీల సామర్థ్యానికి మించిన వరద వచ్చిన సందర్భాల్లో ఆ ఒత్తిడిని తట్టుకోలేకే పిల్లర్లకు పగుళ్లు వచ్చినట్టు ఎస్డీఎస్‌ఓ గుర్తించింది. సరిగ్గా మేడిగడ్డ వద్ద కూడా ఊహించని వరద పోటెత్తడం వల్ల అక్కడ కూడా ఇదే తరహాలో పగుళ్లు ఏర్పడ్డాయి. కానీ దీన్ని అసెంబ్లీ ఎన్నికల వేళ భూతద్దంలో చూపించి అటు కాంగ్రెస్, ఇటు బీజేపీ కుమ్మక్కై బీఆర్ఎస్‌పై బురదజల్లాయి. మేడిగడ్డ బ్యారేజీలోని రెండు పియర్స్‌కు వచ్చిన పగుళ్లపై నానాయాగీ చేసిన కాంగ్రెస్-బీజేపీ నేతలు మంజీరా బ్యారేజీ పిల్లర్లకు వచ్చిన పగుళ్లపై కనీసం స్పందించకపోవడం వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం. గత ప్రభుత్వాలు నిర్మించిన ప్రాజెక్టులు, బ్యారేజీల్లో స్వల్ప రిపేర్లు వస్తే, అప్పటికప్పుడు వాటిని మరమ్మత్తు చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చారే తప్ప కాళేశ్వరంపై కక్షగట్టినట్టు ఏ ప్రభుత్వాలు గతంలో వ్యవహరించలేదు. పరిపాలన చేతకాక కేవలం రాజకీయ కక్షసాధింపులతో కాలం వెల్లదీస్తున్న ఈ ముఖ్యమంత్రి మంజీరా, మేడిగడ్డ వంటి తాగు సాగునీటి బ్యారేజీలను రిపేర్లు చేయకుండా వదిలేస్తే, సీఎం రేవంత్‌ను, కాంగ్రెస్ సర్కారును చరిత్ర ఎప్పటికీ క్షమించదు అని కేటీఆర్ హెచ్చరించారు. చివరకు జై తెలంగాణ అని కేటీఆర్ నినదించారు.



## తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు

**● ఐఏఎంసీకు కేటాయించిన భూమి జీవో రద్దు**

**హైదరాబాద్,జూన్ 27(పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ హైకోర్టు ంచలన నిర్ణయం ప్రకటించింది. అంతర్జాతీయ ఆర్బిట్రేషన్, మీడియేషన్ సెంటర్ ఐఏఎంసీకు చేసిన భూ కేటాయింపులను హైకోర్టు రద్దు చేసింది. ఐఏఎంసీ భూకేటాయింపుతో పాటు, ప్రస్తుత భవనం నిర్వహణ కోసం జారీ చేసిన జీఓలను కూడా హైకోర్టు కొట్టేసింది. హైదరాబాద్ రాయదుర్గంలోని సర్వే నెంబరు 83/1లో 3.5 ఎకరాలకు పైగా భూమిని కేటాయిస్తూ జారీ చేసిన జీఓను హైకోర్టు కొట్టేసింది. ఐఏఎంసీకి భూమిని కేటాయించడాన్ని సవాల్ చేస్తూ రెండు వేర్వేరు ప్రజాప్రయోజన వ్యాజ్యాలు దాఖలయ్యాయి. న్యాయవాది కె.రఘునాథ్‌రావు, వెంకటరామ్‌రెడ్డి దాఖలు చేసిన వ్యాజ్యాలపై జస్టిస్ కె.లక్ష్మణ్, జస్టిస్ కె.సుజనలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ పిటిషన్లపై జనవరిలో వాదనలు ముగిశాయి. నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ సంస్థకు భూకేయింపు చేశారని న్యాయవాది రఘునాథ్ రావు కోర్టుకు తెలిపారు. ఐటీ కారిడార్‌లో రూ.350 కోట్ల విలువ చేసే భూమిని సుప్రీంకోర్టు తీర్పులకు విరుద్ధంగా కేటాయించారని వాదించారు. అంతర్జాతీయ ఆర్బిట్రేషన్, మీడియేషన్ సెంటర్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తే పలు అంతర్జాతీయ సంస్థల మధ్య వివాదాల పరిష్కారానికి దోహదపడుతుందని అడ్వకేట్ జనరల్ కోర్టుకు తెలిపారు. వివాదాలు కేవలం న్యాయస్థానాల్లో నే కాకుండా.. బయట కూడా పరిష్కరించుకోవచ్చని న్యాయస్థానాలే చెబుతున్నా యన్నారు. ఐఏఎంసీ వల్ల వివాదాలు పరిష్కారమైతే కోర్టులపై కూడా భారం తగ్గుతుందన్నారు. ఇరువైపులా వాదనలు ముగియడంతో జనవరిలో తీర్పును రిజర్వు చేసిన హైకోర్టు శుక్రవారం వెలువరించింది.

## ఫోన్ ట్యాపింగ్ కేసు..

**● ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి వాంగ్మూలం రికార్డు**



**హైదరాబాద్,జూన్ 27(పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ దూకుడు పెంచింది. ఈ కేసులో ప్రధాన సూత్రధారి ప్రభాకర్ రావు అమెరికా నుంచి ఇటీవల హైదరాబాద్‌కు వచ్చి సిటి విచారణకు హాజరైన సంగతి తెలిసిందే. ఇప్పటికే మూడు నాలుగు సార్లు ప్రభాకర్ రావును విచారించిన సిట్ అధికారులు.. తర్వాత ఫోన్ ట్యాపింగ్ బాధితుల వాగ్మూలం రికార్డు చేస్తున్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో బిజెపి ఎంపి ఈటల రాజేందర్ తదితర నాయకుల స్టేట్ మెంట్ రికార్డు చేసిన సిట్.. తాజాగా చేవెళ్ల బిజెపి ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి సిట్‌కు వాంగ్మూలం ఇచ్చారు. దాదాపు గంటన్నరకు పైగా విశ్వేశ్వర్ రెడ్డి స్టేట్‌మెంట్ ను అధికారులు రికార్డు చేశారు. రాష్ట్రంలో మునుగోడు, దుబ్బాక, హుజురాబాద్ ఉప ఎన్నికల సందర్భంలో తన ఫోన్ ట్యాప్ అయినట్టు సిట్ అధికారులకు ఆయన చూపించారు. ఈటల రాజేందర్‌కు డబ్బులు ఇచ్చినట్టు తనపై నిందలు మోపారని.. తనతో పాటు తన భార్య సంగీత ఫోన్ సైతం ట్యాప్ చేశారని సిట్ కు తెలిపారు. ఫిర్యాదు చేస్తే తిరిగి తనపైనే నాన్‌బెయిలబుల్ కేసు పెట్టి ఇబ్బందులకు గురి చేశారని ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి చెప్పినట్లు తెలుస్తోంది.

## సమస్యలపై స్పందించకుంటే 30న ధర్నా

**● జూడాల ప్రకటన**

**హైదరాబాద్,జూన్ 27(పీసీడబ్ల్యూ న్యూస్):** తమ సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం, వైద్యారోగ్య శాఖ మంత్రి స్పందించకపోవడంతో ఈ నెల 30 నుంచి ధర్నా చేపట్టనున్నట్టు తెలంగాణ జూనియర్ డాక్టర్ల అసోసియేషన్ నేతలు వెల్లడించారు. ఈ మేరకు శుక్రవారం టీ జూడాల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఇసాక్ న్యూటన్ ఓ ప్రకటన విడుదల చేశారు. స్టైఫండ్ చెల్లింపులో జాప్యం, మౌలిక సదుపాయాలు కల్పించకపోవడం, బోధనా సిబ్బంది కొరత, స్కాలర్‌షిప్, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లింపులో ఆలస్యంపై ప్రభుత్వానికి పలుమార్లు వినతి పత్రం అందజేసిన ఫలితం లేదన్నారు. ఈ నేపథ్యంలో ఈనెల 30 నుంచి చేపట్టిన ధర్నాలో రాష్ట్ర వ్యాప్తంగా జూడాలు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

## పివి సంస్కరణలే దేశాన్ని బలోపేతం చేశాయి

(మొదటి పేజీ తరువాయి)

హయాంలోనే ఏర్పాటు చేశారని గుర్తుచేసుకున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిగా సర్వేల్ రెసిడెన్షియల్ స్కూల్ నెలకొల్పి గురుకుల విద్యకు తొలి అడుగులు వేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. ÷ఖవీ స్ఫూర్తితోనే రాష్ట్ర విద్యా వ్యవస్థలో సమూల ప్రక్షాళనకు శ్రీకారం చుట్టామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. రాష్ట్రంలో గురుకుల పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేయడంతో పాటు, ప్రతి నియోజకవర్గంలో అంతర్జాతీయ విద్య ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి ప్రజా ప్రభుత్వం సంకల్పించిందని వ్యాఖ్యానించారు. అన్ని వర్గాల విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్య అందించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## 2029 పోలీస్ క్రీడల ఆతిథ్య దేశంగా భారత్

(మొదటి పేజీ తరువాయి)

చెప్పారు. ఈ అవకాశం దక్కడం ప్రతి భారతీయుడికి గర్వకారణమని పేర్కొన్నారు. 'పోలీసు క్రీడల నిర్వహణకు భారత్ ప్రతిష్టాత్మక బిడ్‌ను గెలుచుకొంది. కేంద్ర ప్రభుత్వం నిర్మించిన విస్తారమైన క్రీడా మౌలిక సదుపాయాలకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు లభించింది. 1985 నుంచి రెండేళ్లకు ఒకసారి ప్రపంచ పోలీసు, అగ్నిమాపక కీడ్రలు జరుగుతున్నాయి. ఇప్పటివరకు 20 సార్లు ఈ పోటీలు జరిగాయి. అమెరికా 8, కెనడా 5, యూరప్ 4, బ్రిటన్ 2, చైనా ఒకసారి ఈ క్రీడలు నిర్వహించాయి. 2007 నుంచి 2023 వరకు భారత పోలీసు సిబ్బంది 1400 పతకాలు గెలుచుకున్నారు' అని అమిత్ షా వివరించారు. ఆతిథ్య దేశంగా భారత్ ఎంపికవడంతో ఆనందాన్ని వ్యక్తం చేస్తూ కేంద్ర హోం మంత్రి అమిత్ షా వివరాలు వెల్లడించారు. ప్రతి భారత పౌరుడికి ఇది గొప్ప గర్వకారణమని అమిత్ షా పేర్కొన్నారు. పోలీసు క్రీడల నిర్వహణకు భారత్ ప్రతిష్టాత్మక బిడ్‌ను గెలుచుకుందని అమిత్ షా తెలిపారు. 2023 కెనడాలో జరిగిన 20 పోలీసు క్రీడల్లో 343 పథకాలను 133 మంది పోలీసు సిబ్బంది గెలుచుకున్నారు. వీటిలో 224 బంగారు, 82 వెండి, 37 కాంస్య పథకాలు ఉన్నాయి. 2007 నుంచి 2023 వరకు 1400 పథకాలను భారత పోలీసు సిబ్బంది గెలుచుకున్నారు.

## రాజ్యాంగ పీఠికలో 'లౌకిక', 'సోషలిస్ట్' పదాల తొలగింపు వ్యవహారం

(మొదటి పేజీ తరువాయి)

పెట్టుకున్నారు. రాజ్యాంగం వంటి శక్తివంతమైన ఆయుధాన్ని వారి నుండి లాక్కోవడం వారి నిజమైన ఎజెండా. ఆర్ఎస్ఎస్ ఇలాంటి కలలు కనడం మానేయాలి. మేము వారిని ఎప్పటికీ విజయవంతం కానివ్వము' అని అన్నారు. 1976లో రాజ్యాంగ పీఠికలో చేర్చిన 'సెక్యులర్', 'సోషలిస్ట్' అనే పదాలను తొలగించాలని ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ హోసబాలే డిమాండ్ చేశారు. 1975లో అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ విధించిన ఎమ్జంగ్÷న్సీ గురించి ఆయన విమర్శలు చేశారు.

## అన్నపూర్ణ పేరు మార్చడం దుర్మార్గం

(మొదటి పేజీ తరువాయి)

ప్రస్తుతం కాంగ్రెస్ నేతలు సిగ్గు లేకుండా దేవతామూర్తి అయిన అన్నపూర్ణ పేరును తొలగించి ఇందిరా క్యాంటీన్ అని పేరు మార్చడం హిందూ విశ్వాసాలను అవమానించడమే అని బండి సంజయ్ పేర్కొన్నారు.

## మూడు రాష్ట్రాలకు బిజెపి పర్యవేక్షకులు

(మొదటి పేజీ తరువాయి)

స్థానంలో కొత్త అధ్యక్షుడి ఎన్నిక జరగాల్సి ఉండటంతో పార్టీ సంస్థాగత ఎన్నికల ప్రక్రియ కొనసాగుతోంది. జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకోవాలంటే ఆయా రాష్ట్రాల్లో పార్టీ సంస్థాగత ఎన్నికలు పూర్తి కావాల్సి ఉంటుంది. 37 రాష్ట్రాల్లో సంస్థాగత ఎన్నికలు జరగాల్సి ఉండగా, జాతీయ అధ్యక్ష ఎన్నికల ప్రక్రియకు కనీసం 19 చోట్ల ఎన్నికలు పూర్తికావాల్సి ఉంటుంది. ఇంతవరకూ 14 చోట్ల పార్టీ పార్టీ సంస్థాగత ఎన్నికలు పూర్తయ్యాయి. బీజేపీ కీలక రాష్ట్రాలైన ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, కర్ణాటక, గుజరాత్‌లోనూ పార్టీ సంస్థాగత ఎన్నికలు ఇంకా పూర్తికాలేదు. ఈ రాష్ట్రాలకు జనవరిలోనే రాష్ట్ర ఎన్నికల అధికారులను పార్టీ నియమించింది. పార్టీ జాతీయ అధ్యక్షుడి పదవీకాలం మూడేళ్ల పాటు ఉంటుంది. 2020 జనవరిలో జేపీ నడ్డా పార్టీ అధ్యక్షుడి పగ్గాలు చేపట్టారు. అయితే 2024లో లోక్‌సభ ఎన్నికల కారణంగా ఆయన పదవీకాలాన్ని పొడిగించారు. కొత్త అధ్యక్షుడి నియామకం జరిగేంత వరకూ ఆయన ఈ పదవిలో కొనసాగుతారు.

# సీనియర్ జర్నలిస్ట్ ఆడెపు మహేందర్ మృతికి "టిడబ్ల్యూజెఎఫ్" సంతాపం

● హన్స్ ఇండియా పత్రిక వరంగల్ బ్యూరో చీఫ్‌గా ఆడెపు మహేందర్ సుపరిచితుడు ● కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న మహేందర్ గుండె పోటుతో మృతిచెందటం బాధాకరం



**హనుమకొండ,జూన్ 27(పీసీడబ్ల్యూ న్యూస్):**మొన్నటికి మొన్న దత్తురెడ్డి అకాలమరణం మరువకముందే మరో సీనియర్ జర్నలిస్టు హన్స్ ఇండియా వరంగల్ బ్యూరో చీఫ్ ఆడెపు మహేందర్ (55) గురువారం గుండె పోటుతో మృతి చెందటం జర్నలిస్టు సమూహాన్ని శోకసంద్రంలో ముంచింది. ఆడెపు మహేందర్ మృతికి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టిడబ్ల్యూజెఎఫ్)బొక్క దయాసాగర్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్ తోపాటు హనుమకొండ జిల్లా అధ్యక్షులు టీవీ రాజు, ప్రధాన కార్యదర్శి అంతడుపుల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు దామెర రాజేందర్ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. గత కొంత కాలంగా ఆయన అనారోగ్యంతో బాధ పడుతూ తుదిశ్వాస విడువటం బాధాకరం. ఆడెపు మహేందర్ హన్స్ ఇండియా దిన పత్రికలో గత పది హేను సంవత్సరాలు గా ఉమ్మడి వరంగల్ బ్యూరో చీఫ్ గా కొనసాగుతు జర్నలిస్టు సమూహాతో పాటు ఈ ప్రాంతంలోని అన్ని వర్గాల ప్రజలకు సుపరిచితుడిగా ఉన్నారు. ఆయన స్వస్థలం కరీంనగర్ జిల్లా హుజూరాబాద్. తనదైన శైలిలో అనేక పరిశోధనాత్మక కథనాలు రాశారు. హైదరాబాద్, ఖమ్మం జిల్లాలో జర్నలిస్ట్ గా పని చేశారు. ఆయన మృతికి టిడబ్ల్యూజెఎఫ్ సంతాపం ప్రకటిస్తు, వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు.

# జూలై 5న కురవిలో జరిగే సిపిఐ జిల్లా బహిరంగ సభ జయప్రదం చేయాలి

● సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనం నేని సాంబశివరావు రాక ● బి విజయసారథి సిపిఐ జిల్లా కార్యదర్శి





**కురవి జూలై 27(పి.సి.డబ్ల్యూ న్యూస్):** సిపిఐ జిల్లా మహాసభల సందర్భంగా జులై 5న కొరివిలో మహా ప్రదర్శన బహిరంగ సభకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి సాంబశివరావు హాజరవు తున్నందున ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి విజయ సారధి పిలుపునిచ్చారు కురవి మండల కేంద్రం పార్టీ కార్యాలయంలో మండల ముఖ్య నాయకుల సమావేశం తురక రమేష్ అధ్యక్షతన జరగగా బహిరంగ సభ కరపత్రాన్ని ఆవిష్కరించి, విజయ సారధి మాట్లాడుతూ మహబాద్ జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం పలు తీర్మానాలు చేసి ,వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారం కోసం సమరశీల పోరాటాలు నిర్వహిస్తూ, స్థానిక ఎన్నికలలో ఎక్కువ స్థానాలలో ప్రాతినిధ్యం ఉండే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తామని ఈ మహాసభలు పార్టీ బలోపేతానికి ఎంతో తోడ్పడతాయని అన్నారు మొదటి రోజు జరిగే మహాప్రదర్శన బహిరంగ సభకు ఎక్కువ సంఖ్యలో ప్రజలను తీసుకువచ్చే విధంగా కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రచారాన్ని చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో ఆత్మ కమిటీ చైర్మన్ ,సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి, మండల కార్యదర్శి కరణం రాజన్న ,నెల్లూరు నాగేశ్వరరావు, బుర్ర సమ్మయ్య, దొంతు రామ్మూర్తి ,బుడమ వెంకన్న, దూదికట్ల సారయ్య, బసవ కొమరయ్య బొల్లు వెంకన్న బొల్లం ఉప్పలయ్య, గజ్జి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం కోసం స్థల పరిశీలన

● నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి



**నర్సంపేట, జూన్ 27(పీసీడబ్ల్యూ న్యూస్):** నర్సంపేట నియోజకవర్గంలోని ఖానాపురం మండలం అశోక నగర్ గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ స్కూల్ నిర్మించనున్న స్థలాన్ని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గానికి నూతనంగా మంజూరైన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం కోసం ప్రభుత్వం ఇటీవల 200 కోట్ల రూపాయలు మంజూరు చేసిందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ లో పేద విద్యార్థుల కోసం అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించడానికి అన్ని సౌకర్యాలతో 30 ఎకరాలలో విశాలవంతమైన అదునాతణమైన భవనాలు నిర్మించనున్నట్టు తెలిపారు ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం కోసం స్థలాన్ని సేకరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్,మార్కెట్ డైరెక్టర్ గట్టి సారంగపని, ఆర్డిఓ, మరియు ఇతర అధికారులు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్‌కు శోక సప్త హృదయాల మధ్య ఘన నివాళులు

● ఎస్ఐ శ్రీరాముల శీనన్న పై గానం చేసిన సిడి ఆవిష్కరణ









**హనుమకొండ,జూన్ 27(పీసీడబ్ల్యూ న్యూస్):**వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం నారక్కపేట గ్రామంలో ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ ప్రథమ వర్ధంతి వేడుకలు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, వివిధ సామాజిక సంఘ కర్తలు, సామాజికవేత్తల మధ్య శోకతప్త హృదయాలతో అశ్రు నివాళు లర్పించారు. గురువారం నారక్కపేట గ్రామంలోని శ్రీరాముల శ్రీనివాస్ నివాసంలో సంతాప సభ కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు న్యాయవాది గురుమిళ్ళ రాజు అధ్యక్షతన జరిగింది. ముందుగా శ్రీనివాస్, ఆత్మీయ కళాబృందం పులుకుర్తి రాజేందర్, గోల్కొండ బుచ్చన్న, రెలా కుమార్, సారధ్యంలో శ్రీనివాసును స్మరిస్తూ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆటపాటలతో అలరించారు. అనంతరం శ్రీరాముల శ్రీనివాస్ పై గానం చేసిన సిడిని ఆవిష్కరించారు. గురుమిళ్ళ రాజు మాట్లాడుతూ.. శ్రీరాముల శ్రీనివాస్ మరణానికి కారకులైన హంతకులకు శిక్ష పడే వరకు న్యాయబద్ధంగా చట్టబద్ధంగా పోరాడుతామన్నారు. శీనన్న ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ భీమ్ డ్రంబ్ సంస్థ వ్యవస్థాపకులు నలిగంటి శరత్, తంపుల మొగిలి, గన్నవరం సరోజన, మొగిలిచర్ల విలాస్, శ్రీనివాస్ బ్యాచ్ మెంట్ ఎస్ఐలు, కుటుంబ సభ్యులు కృష్ణవేణి, రామస్వామి, రాములు, శంకరమ్మ ఇందిర, జెట్టి సదానందం, జయపాల్, రాజ కొమురయ్య, బంధుమిత్రులు పాల్గొన్నారు.

# టీఎంజేఏ ద్వితీయ వార్షికోత్సవాన్ని విజయవంతం చేయండి

● జిల్లా అధ్యక్షులు చంద శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బేతమల్ల సహదేవ్



**మహబూబాబాద్ జిల్లా జూన్ 27(పి.సి.డబ్ల్యూ న్యూస్):**ఈనెల 29న,నెల్లికుదురు మండల కేంద్రంలోని జరిగే తెలంగాణ మాల జర్నలిస్టుల అసోసియేషన్ ద్వితీయ వార్షికోత్సవాన్ని విజయవంతం చేయాలని,ఆ సంఘం జిల్లా అధ్యక్షులు చంద శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి బేతమల్ల సహాదేవ్ పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని స్థానిక మహబూబాబాద్ జిల్లా ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లోనే జరిగిన ఆ సంఘ ముఖ్య సమావేశంలో వారు మాట్లాడుతూ నెల్లికుదురు మండల కేంద్రంలో నిర్వహించే ద్వితీయ వార్షికోత్సవానికి జిల్లాలోని వివిధ మీడియా సంస్థలులో పనిచేస్తున్న మాల జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. విధి నిర్వహణలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను వారు తీవ్రంగా ఖండించారు ప్రతి వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని జర్నలిస్టు పిల్లలకు 100 శాంతం ఉచిత వైద్య కల్పించాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని వివిధ గ్రామాల్లో ఉన్న దళిత జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్లు తప్పకుండా ఇవ్వాలని కోరారు. త్వరలో ఈ విషయంపై ఎమ్మెల్యేలను కలిసి వినతి పత్రం అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌర అధ్యక్షులు బొడ్డు అశోక్, ఉపాధ్యక్షులు బండా రాజ్ కుమార్,ప్రచార కార్యదర్శి కొప్పుల శ్రీనివాస్,కమిటీ సభ్యులు యనమాల కిరణ్,సంఘ నాయకులు గండమాల రోశయ్య,కమటం నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

● జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**మహబూబాబాద్ జిల్లా జూన్ 27 (పి.సి.డబ్ల్యూ న్యూస్):** జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ని వి.సి సమావేశ మందిరంలో స్థానిక సంస్థలు, రెవెన్యూ అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టొప్పో, కె.వీరబ్రహ్మా చారీ లతో కలిసి రోడ్డు ప్రమాదాల నియంత్రణపై సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు భద్రత ప్రమాణాలపై విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని హై రిస్క్, హై డెన్సిటీ ఉన్న ప్రాంతాలను గుర్తించాలని, జిల్లాలో అధికంగా ట్రాఫిక్ ఉండే జంక్షన్ల వద్ద అవసరమైన జాగ్రత్తలు చేపట్టాలన్నారు. పాఠశాల వద్ద స్కూల్ జోన్ బోర్డులు ఉండాలని, ఫ్లైఓవర్ వద్ద రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలన్నారు. జంక్షన్‌లో ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటుకు ప్రతిపాదనలు తయారు చేయాలని, అవసరమైన లైటింగ్ సౌకర్యం కల్పించాలని, జంక్షన్ల కంటే ముందు ఇరు వైపులా అవసర మైన బోర్డులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పాఠశాలల్లో, కళాశాలల్లో విద్యార్థుల కు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కలిపించాలని అన్నారు. లారీలు, ట్రాక్టర్‌లు, భారీ వాహనాలు, కార్లకు ముందు వెనుక తప్పని సరిగా రేడియం స్టిక్కర్లు ఉండాలని, . ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ వాడకంపై విస్తృత ప్రచారం కల్పించాలని, బ్లాక్ స్పాట్స్ వద్ద స్పీడ్ లిమిట్ బోర్డులను, యాక్సిడెంట్ ఏరియాలో స్టిక్కర్లు ఏర్పాటు చేయాలని, ఆటో డ్రైవర్లకు, ట్రాక్టర్ డ్రైవర్లకు రోడ్డు భద్రత, మితీమీరిన వేగం పై అవగాహన కార్యక్రమాలు, అదేవిధంగా వాహనాలకు డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ తీసుకునే విధంగా అవగాహన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ తిరుపతి రావు, ఆర్అండ్‌బి ఈఈ భీమ్లా, డి.ఈ.ఓ డాక్టర్ ఏ.రవీందర్ రెడ్డి, , బి.సి, మైనారిటీ అధికారులు ఎం.నరసింహస్వామి, శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్లు, వెల్ఫేర్ కళాశాలల ప్రిన్సిపాల్ లు, తదితరులు పాల్గొన్నారు.



# పోచమ్మ బోనాలకు హాజరైన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**గంగాధర జూన్ 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లాచొప్పదండి నియోజకవర్గం కొడిమ్యాల మండలం నల్లగొండ గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో జరిగిన పోచమ్మ బోనాలకు స్థానిక నాయకులతో కలిసి హాజరై, అమ్మవారిని దర్శించుకున్న గౌరవ చొప్పదండి శాసనసభ సభ్యులు డా" శ్రీ మేడిపల్లి సత్యం మరియు కార్యకర్తలు మరియు భక్తులు అధిక సంఖ్యలోపాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నూతన గ్రామ కమిటీ అధ్యక్షునికి సన్మానం


- సన్మానించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



**షాద్ నగర్, జూన్ 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం పెంజర్ల బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు గా నూతనంగా ఎన్నుకోబడిన సంగుడం జంగయ్యను ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు మెండే కృష్ణయ్య,మండల ఉపాధ్యక్షుడు దామోదర్ రెడ్డి ,మాజీ సర్పంచ్ వనం బాల్ రాజ్,గ్రామ కమిటీ ప్రెసిడెంట్ జంగయ్య,గ్రామ ఉపాధ్యక్షుడు రాములు,బి.రాజు,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేశాల భీమయ్య,మాజీ వార్డ్ మెంబర్ పోచయ్య, గ్రామ మాజీ అధ్యక్షుడు మల్లయ్య, కార్యవర్గ సభ్యుడు బీరయ్య ,గ్రామ రైతు కో ఆర్డినేటర్ శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

# ఇంద్రానగర్ సర్పంచ్ అక్రమ్ సోదరుడు మృతి

- విచారం వ్యక్తం చేసిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్



**షాద్ నగర్, జూన్ 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** అనారోగ్యంతో మరణించిన ఇంద్రానగర్ మాజీ సర్పంచ్ అక్రమ్ సోదరుడు ఖాజా పాష మరణవార్త తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్ళి నివాళులర్పించిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వై. రవీందర్ యాదవ్... ఖాజా పాష మరణం బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# పేద ప్రజల సొంతింటి కళ నెరవేర్చిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

- కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్ర రాజు



**నెక్కొండ జూన్ 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని బంజారుపల్లి ధర్మా తండా లో పాపవత్ అరుణ- శంకర్ లు కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకుల సమక్షంలో ఇందిరమ్మ ఇల్లు ముగ్గు పొయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో బంజరపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్ర రాజు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పొన్నాల స్వామి తదితరులు గ్రామ పార్టీ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా డిసిసి లీగల్ సెల్ మీడియా కన్వీనర్ కొత్త ప్రకాశ్ పుట్టిన రోజు వేడుకలు...



**కరీంనగర్,జూన్27(పీసీడబ్ల్యూ న్యూస్):** డిసిసి లీగల్ సెల్ మీడియా కన్వీనర్, కరీంనగర్ బార్ అసోసియేషన్ మాజీ సెక్రెటరీ, సీనియర్ న్యాయవాది కొత్త ప్రకాశ్ జన్మ దిన వేడుకలు ఘనంగా జరిగాయి. శుక్రవారం కరీంనగర్ జిల్లా కోర్టు ఆవరణ లో కొత్త ప్రకాశ్ జన్మ దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి శాలువ తో సన్మానించారు. కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు లింగంపల్లి నాగరాజు జిల్లా కోర్టు పిపి జూలూరి శ్రీరాములు,సీనియర్ న్యాయవాదులు సుదగొని జనార్ధన్ గౌడ్, తునికి పవన్ , కటకం శ్రవణ్, చిట్టంపల్లి కిరణ్ కుమార్, పంజా ల విజయ్ భాస్కర్, జి విలాస్ రావు, మహేందర్ గౌడ్, గుజ్జ సతీశ్ రమణ, చంద్రపాటి కిరణ్ కుమార్ , చెప్యాల శ్రీనివాస్, కొత్త నరసింహారెడ్డి,ముని వేణు గోపాల్, గిన్నె సతీష్‌లు పాల్గొని కొత్త ప్రకాశ్‌కు జన్మదిన శుభాకాక్షలు తెలిపారు.

# హెలెన్ కెల్లర్ 145వ పుట్టిన రోజు వేడుకలు

**- మహబూబాబాద్ జిల్లా దివ్యాంగ నాయకులు సయ్యద్ ఖాజా**



**కురవి జూన్ 27(పి.సి.డబ్ల్యూ న్యూస్):** హెలెన్ కెల్లర్ 145 వ పుట్టినరోజు సందర్భంగా మహబూబాబాద్ జిల్లాలోని దివ్యాంగులు హెలన్ కెల్లర్ ఫోటోకు పూలమాలవేసి ఘనంగా పుట్టినరోజును జరుపుకోవడం జరిగింది సమాజంలో దివ్యాం గులకు వారి హక్కుల సాధన కోసం దివ్యాంగులు ఎదుర్కొ న్నటువంటి సమస్యలను గురించి అనేకమైనటువంటి ఉద్యమా లను నిర్వహించడం జరిగిందని గుర్తు చేసుకోవడం జరిగింది ఈమె ప్రపంచవ్యాప్తంగా దివ్యాంగుల యొక్క హక్కులు విభిన్న ప్రతిభవంతులైన మూగ, చెవిటి, శారీరక వైకల్యం. ఉన్నవారి సాధకబాధకాలను వారి హక్కులను వివరించిన మహిళ అలాగే దివ్యాంగుల ఆత్మవిశ్వాసం కోసం అనేక కార్యక్రమాలు నిర్వహించిన మహిళా గొప్పదనాన్ని వివరిస్తూ ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా దివ్యాంగ నాయకులు సయ్యద్ ఖాజా, రేగ, పాపయ్య సమ్మెట, కృష్ణయ్య తేజావత్ హనుమంతు నాయక్ దుగ్గి, సారయ్య, మల్లికార్జున్. , భాస్కర్ , రవి యుగేందర్ , రాజు తదితరులు పాల్గొనడం జరిగింది

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సుడా చైర్మన్...



**కరీంనగర్,జూన్27(పీసీడబ్ల్యూ న్యూస్):** పలు అభివృద్ధి పనులకు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు.సప్తగిరి కాలనిలోని కోదండ రామాలయం పక్కన సప్తగిరి కాలని కమ్యూనిటీ భవన నిర్మాణానికి పది లక్షలు కేటాయించి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు.కిసాన్ నగర్ లోని క్రిస్టియన్ స్మశాన వాటికకు ప్రహరీ గోడ నిర్మాణానికి పది లక్షలు మంజూరు చేసి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక నాయకుల మరియు ప్రజల కోరిక మేరకు నిధులు మంజూరు చేసి అభివృద్ధి పనులు చేపడుతున్నామని రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో అభివృద్ధి ఒకవైపు సంక్షేమం ఒకవైపు కొనసాగుతోందని రాబోయే రోజుల్లో ఇంకా నిధులు వెచ్చించి ప్రజల సమస్యలు పరిష్కరిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్లు చాడగొండ బుచ్చిరెడ్డి,దిండిగాల మహేష్,తుమ్మల రమేష్ రెడ్డి,గౌతమ్ రావు,రామయ్య, కేశవరెడ్డి,రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఆదర్శ విప్లవ కమ్యూనిస్టు, సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ డివి కృష్ణ ఆశయాలను కొనసాగిస్తాం

**● గుజ్జుల సత్యనారాయణ రెడ్డి సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా సహాయ కార్యదర్శి**



**గోదావరిఖని,జూన్27(పీసీడబ్ల్యూ న్యూస్):** శుక్రవారం రోజున గోదావరిఖని టియుసిఐ, కార్యాలయంలో సిపిఐ ఎంఎల్, మాస్ లైన్ ప్రజాపంథా ఆధ్వర్యంలో విప్లవ ఉద్యమానికి వన్నెతెచ్చిన నాయకుడు, ఆదర్శ విప్లవ కమ్యూనిస్టు నేత,ప్రజాపంథా పోరాటాలకు పునాది వేసిన ఉద్యమ నిర్మాణకర్త కామ్రేడ్ దుర్గంపూడి వెంకట కృష్ణ(డి.వి.కె) మూడవ వర్ధంతి సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ ప్రజాపంథా జిల్లా సహాయ కార్యదర్శి గుజ్జుల సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ తను చిన్నతనంలోనే ఉద్యమం వైపు ఆకర్షితులై అంచలంచెలుగా ఎదుగుతూ ప్రభుత్వ లేబర్ ఆఫీసర్ గా ఉన్నప్పటికీ వారి ఉద్యోగానికి రాజీనామా చేసి ఉద్యమాలవైపు డివికె అన్న నడిచాడు అన్నారు. కార్మిక సంఘం స్థాపించి అనేక మంది నాయకులను విప్లవం వైపు నడిపాడు అన్నారు. బీడీ కార్మికుల అభ్యున్నతి కోసం, జీవన భృతి కోసం పోరాటం చేశాడు అన్నారు. తాను నమ్మిన రాజకీయ సైద్ధాంతిక విషయాల మీద ఏనాడు ఊగిసలాడకుండా చివరిదాకా నిలబడ్డాడు అని గుర్తు చేశారు. అదేవిధంగా పార్టీలోని విధానాలను వ్యతిరేకిస్తూ నిర్మాణంలో మార్పులు అవసరమని 2022 ఫిబ్రవరిలో సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంథా పార్టీని నెలకొల్పి అదే సంవత్సరంలో అన్న అమరుడయ్యారు అని తెలిపారు. మనదేశంలో మతోన్మాదం పెచ్చురెల్లి బిజెపి,ఆర్ఎస్ఎస్ శక్తులు రెచ్చగొడుతూ పౌరహక్కులను, దేశ బహుళతత్వాన్ని చిదిమివేస్తూ ఫాసిజం మార్గంలో నడక సాగిస్తున్నది అన్నారు. దేశ సంపదను కొద్దిమంది కార్పొరేట్లకు అప్పగిస్తూ సామాన్య ప్రజలపై మారణహోమాన్ని, నిర్బంధకాండను ప్రయోగిస్తుంది అన్నారు.సమానత్వం కోసం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వాల కోసం, హక్కుల కోసం,అసమానతలకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. ఫాసిజానికి వ్యతిరేకంగా పోరాడుతూ సోషలిస్టు సమాజాన్ని సాధించడమే మనం డివి కృష్ణ అన్నకు మనం ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. పార్టీ పెద్దపల్లి డివిజన్ కార్యదర్శి తోకల రమేష్, జిల్లా కమిటీ సభ్యులు గొల్లపల్లి చంద్రయ్య గూడూరి వైకుంఠం మార్త రాములు పుల్లూరి నాగభూషణం, కలువల రాయమల్లు బుషిపాక దేవయ్య, ధర్మాజీ నరసయ్య, గాజుల సారంగపాణి. తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ సామాజికవేత్త హోమియోపతి వైద్యులు అశోక్‌ను పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ డిప్యూటీ స్పీకర్ డాక్టర్ రామచంద్రనాయక్



**మహబూబాబాద్ జిల్లా జూన్27 (పి.సి.డబ్ల్యూ న్యూస్):** ఇటీవల ఒక సేవా కార్యక్రమానికి చిన్న గూడూరు కు వెళ్తుండగా ఎదురుగా స్పీడుగా వస్తున్న ట్రిపుల్ రైడర్ యూత్ స్పోర్ట్స్ బైక్ ఢీకొట్టగా ఘోర రోడ్డు ప్రమాదానికి గురై తృటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకుని, ప్రాథమిక చికిత్స మానుకోటలో చేయగా తదుపరి ఉన్నత స్థాయి చికిత్స కోసం హనుమకొండలోనీ ఒక ప్రైవేటు హాస్పిటల్ లో చికిత్స పొంది మానుకోటకు చేరుకున్న ప్రముఖ సామాజికవేత్త, హోమియోపతి వైద్యులు డాక్టర్ పరికిపండ్ల అశోక్ ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ డిప్యూటీ స్పీకర్ డాక్టర్ రామచంద్రనాయక్ పరామర్శి0చి త్వరగా కోలుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. డాక్టర్ అశోక్ త్వరగా కోలుకొని మళ్లీ సమాజసేవలో పునరంకితం కావాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలోని అడ్వకేట్స్ కాలనీలో డాక్టర్ అశోక్ ను పరామర్శించిన వారిలో సుశ్రుత హాస్పిటల్ అధినేత డాక్టర్ మాలోతు రవీంద్ర నాయక్, బిజెపి నాయకులు ధారా వెంకటేశ్వర్లు, రానా, పైండ్ల శ్రీనివాస్ లతోపాటు పలు బిసి,ప్రజా సంఘాల నాయకులు ఉన్నారు.

# బొల్లారంలో అంగరంగ వైభవంగా పూరి జగన్నాథుడి రథయాత్ర..

**● రథోత్సవాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్..**

**● వేల సంఖ్యలో తరలివచ్చిన ఒరిస్సా వాసులు, జగన్నాథుడి భక్తులు**

**● అన్ని వర్గాల ప్రజలను కడుపులో పెట్టుకొని చూసుకుంటున్నాం: ఎమ్మెల్యే జిఎంఆర్**





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 27(పిసిడబ్ల్యూ న్యూస్):** పూరి జగన్నాథుడి విశ్వ ప్రసిద్ధ రథయాత్ర పురస్కరించుకుని బొల్లారం మున్సిపల్ పరిధిలో గల జగన్నాథుని ఆలయంలో నిర్వహించిన రథయాత్ర కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం.. రథయాత్ర కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. వేలాది భక్తుల జయ జయధ్వనుల మధ్య రథయాత్ర ప్రారంభమైంది.ఈ సందర్భంగా భక్తులనుద్దేశించి ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ మినీ ఇండియా గా పేరొందిన బొల్లారం మున్సిపాలిటీలోని అన్ని వర్గాల ప్రజలను కడుపులో పెట్టుకొని చూసుకుంటున్నామని తెలిపారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరిని భాగస్వాములను చేస్తూ వారి ఆర్థిక అభ్యున్నతికి పాటుపడుతున్నామని తెలిపారు. పూరి జగన్నాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్టు తెలిపారు. అన్ని వర్గాల ప్రజల పండుగలను సమ ప్రాధాన్యతతో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బాల్ రెడ్డి, సీనియర్ నాయకులు హనుమంత్ రెడ్డి, సీనియర్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# గంగాధర మండలం మల్లాపూర్‌లో శుక్రవారం సభ





**గంగాధర, జూన్ 27 (పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంమల్లాపూర్ గ్రామంలో , నడింపల్లి మరియు మల్లాపూర్ అంగన్వాడీ కేంద్రాలతో శుక్రవారం సభలో భాగంగా వివేకానంద విద్యా పరిషత్ ట్రస్ట్ అధ్వర్యంలో గ్రామ సంతోషిమాత ఆలయంలో అర్చకులు హరికిషన్ గారిచే అంగన్వాడీ ఫ్రీ స్కూల్ పిల్లలకు సామూహిక అక్షరాబ్యాసం మరియుఅన్న ప్రసన్న కార్యక్రమం చేయడం జరిగింది. వెయ్యి రోజుల ప్రాముఖ్యత గురించి గర్భిణులకు బాలింతలకు వివరించడం జరిగింది కార్యక్రమంలో సిడిపిఓ నర్సింగరాణి ,సూపర్వైజర్ రేణుక ,స్పెషల్ ఆఫీసర్ శివ నాగేందర్ రెడ్డి ,గ్రామపంచాయతీ సెక్రెటరీ సాయికుమార్ ,అంగన్వాడి టీచర్స్ కవిత,రమణ, మాజీ సర్పంచ్ ఆకుల శంకరయ్య ఆయా శైలజ,ఏ ఎన్ మ్ శ్రీలత ఆశా శారద గర్భిణులు బాలింతలు ఫ్రీ స్కూల్ పిల్లల తల్లిదండ్రులు గ్రామప్రజలు, యువత,స్వామి వివేకానంద విద్యా పరిషత్ ట్రస్ట్ సభ్యులు తూడి కళ్యాణ్ ,భీమ సురేష్,బీమా హరీష్, వెంగల ప్రదీప్ ,కాసం హరీష్ కోల సతీష్ గంగాధర శ్రీనివాస్,గంగాధర మహేష్, వంగపెల్లి చక్రిధర్,కోల అజయ్ దూస రఘు పాల్గొన్నారు.

# కొత్తూరు (సి) పాఠశాలలో మాత జ్ఞాన సరస్వతి విగ్రహ ఆవిష్కరణ

**● ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్**



**సిరోల్, జూన్ 27(పి.సి.డబ్ల్యూ న్యూస్):** మండలం, కొత్తూరు (సి) గ్రామంలోని ఉన్నత పాఠశాలలో,గ్రామానికి చెందిన దాత దయ్యాల నాగేశ్వర్ గౌడ్ తన సొంత ఖర్చులతో ఏర్పాటుచేసిన మాత జ్ఞాన సరస్వతి విగ్రహం, సభ వేదికను జూన్ 27వ తేదీన ఘనంగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ హాజరై,మాత విగ్రహాన్ని ఆవిష్కరించి విద్యా ప్రాధాన్యతను వివరించారు. "విద్య వల్లే వ్యక్తి వికాసం సాధ్యం, మాత జ్ఞాన సరస్వతి ఆశీస్సులతో విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి," అని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కురవి మండల పార్టీ అధ్యక్షులు శ్రీ అంబటి వీరభద్రం గౌడ్ , సిరోల్ మండల పార్టీ అధ్యక్షులు శ్రీ కొండపల్లి కరుణాకర్ రెడ్డి ,డిఇఓ శ్రీ రవీందర్ రెడ్డి ,ఎంఈఓ శ్రీ లచ్చిరామ్ నాయక్ , గ్రామ పార్టీ అధ్యక్షుడు శ్రీ మలిశెటి వేణు ,పాఠశాల ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఇటువంటి సత్కార్యాలు గ్రామాభివృద్ధికి మార్గదర్శకంగా నిలుస్తాయని ప్రజల అభిప్రాయం దాత నాగేశ్వర్ గౌడ్ అందించిన ఈ విరాళం పాఠశాల విద్యార్థులపై మంచి ప్రభావం చూపుతుందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

# హుజురాబాద్‌లో మినీ స్టేడియం ఏర్పాటు అంశంపై మున్సిపల్ కమిషనర్‌తో చర్చించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...

**హుజురాబాద్,జూన్27(పీసీడబ్ల్యూ న్యూస్):** హుజురాబాద్ పట్టణంలో మినీ స్టేడియం ఏర్పాటు అంశంపై శుక్రవారం రోజున బిజెపి జిల్లా శాఖ అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి మున్సిపల్ కమిషనర్ తో చర్చించారు. ఇటీవల కరీంనగర్ పార్లమెంటు సభ్యులు, కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ కు జిల్లా అధ్యక్షుడి కృష్ణారెడ్డి, హుజురాబాద్ బిజెపి శ్రేణుల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం నిధులతో స్టేడియం ఏర్పాటు వినతిపత్రం సమర్పించారు. ఈ మేరకు గంగాడి కృష్ణారెడ్డి హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ ను కలిసి స్టేడియం నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలు, పరిపాలన అనుమతుల విషయంపై చర్చించారు. ఈ సందర్భంగా స్టేడియం ఏర్పాటు కోసం మున్సిపల్ కమిషనర్, జిల్లా అధికారులు, ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించినట్లు గంగాడి కృష్ణారెడ్డికి తెలియజేశారు. ఎంతోమంది ప్రతిభావంతులైన క్రీడాకారులు ఉన్నారని, వారికి సరైన మైదానం లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని ఇటీవల కేంద్రమంత్రి బండి సంజయ్ దృష్టికి తీసుకువెళ్తే ఆయన సానుకూలంగా స్పందించారని గంగాడి కృష్ణారెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. ముఖ్యంగా గత బిఆర్ఎస్, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇక్కడి ప్రాంతంలో మినీ స్టేడియం ఏర్పాటు చేస్తామని హామీలు ఇచ్చి, ఆ వాగ్దానాన్ని అమలు చేయలేకపోయాయని తెలిపారు. హుజురాబాద్ పట్టణంలో మినీ స్టేడియం ఏర్పాటు కోసం అనువైన ప్రాంతాలు ఉన్నాయని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో ఆ ప్రాంతాల్లో మినీ స్టేడియం ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలు మున్సిపల్ కమిషనర్ పంపించడం పట్ల ఆయన ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు,జిల్లా కౌన్సిల్ మెంబర్ రావుల వేణు, సీనియర్ నాయకులు నల్ల సుమన్, కొలిపాక శ్రీనివాస్, యాంసాని శశిధర్,యాళ్ళ సంజీవరెడ్డి, అంకతి వాసు, బోరగాల సారయ్య, కొలిపాక వెంకటేష్ పాల్గొన్నారు.



# రసమయి బాలకిషన్ నోరు అదుపులో పెట్టుకో...

- కవ్వంపల్లి మీద నిరాధారమైన ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోం
- మానకొండూరు అభివృద్ధిని అడ్డుకుంటే ఉపేక్షించేది లేదు
- ఇందిరమ్మ ఇండ్ల పై రసమయి బాలకిషన్ చేసిన వ్యాఖ్యలు వెంటనే వెనక్కి తీసుకోవాలి
- రసమయి ఒక రాజకీయ బ్లాక్ మెయిలర్
- కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్




**కరీంనగర్,జూన్27(పీసీడబ్ల్యూ న్యూస్):** ఇందిరమ్మ ఇండ్ల పైన మానకొండూరు నియోజకవర్గం అభివృద్ధి పైన రసమయి బాలకిషన్ చేసిన వ్యాఖ్యలు వెంటనే వెనక్కి తీసుకోవాలని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవంపల్లి సత్యనారాయణకు బహిరంగ క్షమాపణ చెప్పాలని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్ డిమాండ్ చేశారు. స్థానిక జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన పత్రిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ప్రజాపాలనలో మానకొండూరు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక రసమయి బాలకిషన్ ఒక పిచ్చి పట్టిన వ్యక్తిలా వ్యవహరిస్తున్నారని, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ గారి మీద, కాంగ్రెస్ పార్టీ మీద నిరాధారమైన ఆరోపణలను చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుందని ప్రతి నియోజకవర్గానికి మొదటి విడత గా 3500 మంజూరు చేశారని దాదాపుగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో ముఖ్యంగా మానకొండూరు నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి పనులు ప్రారంభించారని, దమ్ముంటే నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామం చూపించాలని సవాల్ విసిరారు. డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకి ప్రజల నుండి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక రసమయి బాలకిషన్ నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని ఆయన అన్నారు. ఆయన ఆరోపిస్తున్న దాని ప్రకారం ఎక్కడైనా లబ్ధిదారుల వద్ద డబ్బులు తీసుకొని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినట్టు నిరూపిస్తే రాజకీయాలనుంచి తప్పుకుంటామని లేని పక్షంలో రసమయి బాలకిషన్ బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కేవలం 16 నెలల కాలంలో మానకొండూరు నియోజకవర్గం అభివృద్ధి ప్రదాతగా మారి అక్కడి ప్రజల మన్ననలు చూరగొంటున్న వ్యక్తి మంత్రి అయ్యే అవకాశానికి దగ్గరగా వెళ్తే అది జీర్ణించుకోలేని రసమయి బాలకిషన్ వ్యంగ్యంగా మాట్లాడుతూ వ్యక్తి ప్రతిష్టకు భంగం కలిగేలా వ్యవహరిస్తున్నాడని తాను ఎమ్మెల్యేగా ఉన్న పది సంవత్సరాల కాలంలో మంత్రి కాదు కదా కనీసం రసమయికి అప్పటి మంత్రులు అపాయింట్మెంట్ కూడా ఇవ్వలేదన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని ఆయన తెలిపారు. దళిత ద్రోహిగా మారి దళితుల ఆత్మగౌరవాన్ని దొర దగ్గర తాకట్టు పెట్టి అనుక్షణం దళితులను మోసం చేసిన వ్యక్తి దళిత సమాజానికి ఏం సమాధానం చెప్తాడని ఆయన ప్రశ్నించారు. ఆయన ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు దళితుల దగ్గర కమిషన్లు తీసుకొని దళిత బంధు ఇచ్చిన వ్యక్తి, దళితుల మీద అక్రమ కేసులు పెట్టించిన వ్యక్తి, దళిత జాతి బిడ్డనని చెప్పుకోవడం సిగ్గుచేటని అన్నారు. మానకొండూరు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి ముఖ్యంగా రోడ్లు, సుడానిధులతో జరుగుతున్న సుందరీకరణ పనులు, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ కళాశాల, టెక్నికల్ సెంటర్, (%ాణఖీ%) నిధులతో జరుగుతున్న అభివృద్ధి ఇవేవీ రసమయి బాలకిషన్ కు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. రసమయి బాలకిషన్ దుకాణం బంద్ అయిందని మానకొండూరు నియోజకవర్గ ప్రజలు ఆయనను పట్టించుకునే పరిస్థితిలో లేరని ఒక మతిభ్రమించిన వ్యక్తిగా ఇష్టం వచ్చినట్టుగా మాట్లాడుతున్నారని ఇకమీదట ఇలాగే కొనసాగితే కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని తీవ్రంగా మండిపడ్డారు గతంలో సాంస్కృతిక సారధి చైర్మన్ గా తెలంగాణ కోసం గజ్జ కట్టి పాటలు పాడిన కళాకారుల దగ్గర డబ్బులు తీసుకొని ఉద్యోగాలు ఇప్పించిన చరిత్ర రసమయి బాలకిషన్దని అలాంటి వ్యక్తి కవ్వంపల్లి మీద ఆరోపణలు చేయడం దయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉందని ఆయన అన్నారు. ఇక మీదట రసమయి బాలకిషన్ మా నాయకుడు కవ్వంపల్లి సత్యనారాయణ గారిపై నిరాధారమైన ఆరోపణలు చేస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెన్న రాజమల్లయ్య, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు జేరిపోతుల వాసు, జిల్లా కన్వీనర్లు హస్తపురం రమేష్ , జుంజుపల్లి వివేక్ ,కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మీసాల సాయిలు, దుబ్బాసి కుమార్ ,మెరుగు సంపత్ , అంజయ్య, దావా ప్రభాకర్ ఎస్సీ సెల్ నాయకులు సముద్రాల అజయ్, ములకల కవిత, తిట్ల ఈశ్వరి, తంగేళ్ల కిరణ్, మంద మహేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## భార్యా భర్తల లైవ్ న్యూడ్ వీడియోల వింత వ్యాపారం

- భార్యాభర్తల సరికొత్త వ్యాపార ఆలోచన
- రూ.2000కు లైవ్ లింక్, రూ.500కు రికార్డెడ్ వీడియోలు
- టాస్క్‌ఫోర్స్ పోలీసులకు చిక్కిన దంపతులు

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 27(పిసిడబ్ల్యూ న్యూస్):** హైదారాబాద్ లోని బాగ్ అంబర్‌పేట మల్లికార్జున నగర్లో తన భార్యతో లైవ్ న్యూడ్ వీడియోల దందా నడిపిస్తున్న క్యాబ్ డ్రైవర్. క్యాబ్ డ్రైవింగ్ కంటే ఈ దందాతోనే ఎక్కువ డబ్బులు రావడంతో ఇంటిపై హెచ్‌డీ కెమెరాలతో ఫుల్ సెటప్ చేసిన భార్య భర్తలు.రోజుకో కొత్త వీడియోలు అప్లోడ్ చేస్తూ ఆన్‌లైన్‌లో శృంగార చాటింగ్ చేస్తూ యువకులను ఆకట్టుకుంటున్న వింత దంపతులు.రోజురోజుకు ప్రేక్షకులు పెరగడంతో పోలీసులకు చేరిన లైవ్ న్యూడ్ వీడియోల దందా.ఇంటిపై దాడి చేసి హెచ్‌డీ కెమెరాలను, పరికరాలను సీజ్ చేసి, దంపతులను అరెస్ట్ చేసిన ఈస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు.

## ఎస్ఎస్ఆర్ చికెన్, మటన్ షాప్‌ను ప్రారంభించిన బిఆర్ఎస్ యువ నాయకుడు ఐలాపూర్ మాణిక్ యాదవ్





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 27(పిసిడబ్ల్యూ న్యూస్):** సుల్తాన్పూర్ గ్రామంలో ఎస్ ఎస్ ఆర్ చికెన్, మటన్ షాప్‌ను ఘనంగా ప్రారంభించిన బి ఆర్ ఎస్ నాయకులు ఐలాపూర్ మాణిక్ యాదవ్.ఈ కార్యక్రమంలో పాల్గొని, గ్రామ యువతలో ఉపాధి అవకాశాలను పెంపొందించే దిశగా జరుగుతున్న మంచి ప్రయత్నానికి మద్దతు తెలపడం జరిగింది.ఈ ప్రారంభోత్సవంలో కటకం యాదగిరి,కటకం శివ,మన్నే రాములు,ఇతర గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.షాప్ యజమానులు సురేష్, మహేష్ లకు శుభాకాంక్షలు తెలియజేశారు.వాళ్ళ వ్యాపారం అన్ని రకాలుగా అభివృద్ధి చెందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం.కాంగ్రెస్ ఎంపీ కాంటెస్ట్ క్యాండిడేట్ నీలం మధు .పటాన్చెరువు నియోజకవర్గం అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని సుల్తాన్పూర్ గ్రామానికి చెందిన మన్నే శివ నూతన SS స్నేహ నాన్ వెజ్ షాప్ ను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించి, నిర్వాహకుడు శివకి శుభాకాంక్షలు తెలియజేశారు.

## కాంగ్రెస్ అధికార ప్రతినిధి మేనేని రోహిత్ రావునీ కలిసిన: తాజుద్దీన్




**కరీంనగర్ టౌన్, జూన్ 27(పిసిడబ్ల్యూ న్యూస్):** ఈరోజు హైదరాబాదులో కెరీర్ కన్సల్ట్స్ కార్యాలయంలో చైర్మన్, కాంగ్రెస్ అధికార ప్రతినిధి మేనేని రోహిత్ రావునీ కాంగ్రెస్ మైనార్టీ సెల్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు తాజుద్దీన్ మర్యాదపూర్వకంగా కలుసుకొని శాలువాతో సన్మానించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మాజీ యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు అబ్దుల్ రహమాన్ , మహమ్మద్ అమీర్ తదితరులు పాల్గొన్నారు



## కొత్తూరు (సి) పాఠశాలలో మాత జ్ఞాన సరస్వతి విగ్రహ ఆవిష్కరణ

- ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్
- టీయూడబ్ల్యూజే( ఐజేయూ) జిల్లా అధ్యక్షులు చిత్తనూరి శ్రీనివాస్
- సిరోల్ మండల అధికారి లచ్చిరాం నాయక్
- మాత జ్ఞాన సరస్వతి విగ్రహ దాత దయ్యాల నాగేశ్వరరావు గౌడ్



**సిరోల్ జూన్ 27(పి.సి.డబ్ల్యూ న్యూస్):** మండలం, కొత్తూరు (సి) గ్రామంలోని ఉన్నత పాఠశాలలో,గ్రామానికి చెందిన దాత దయ్యాల నాగేశ్వర్ గౌడ్ తన సొంత ఖర్చులతో ఏర్పాటుచేసిన మాత జ్ఞాన సరస్వతి విగ్రహం, సభ వేదికను జూన్ 27వ తేదీన ఘనంగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ హాజరై,మాత విగ్రహాన్ని ఆవిష్కరించి విద్యా ప్రాధాన్యతను వివరించారు. “విద్య వల్లే వ్యక్తి వికాసం సాధ్యం, మాత జ్ఞాన సరస్వతి ఆశీస్సులతో విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి,” అని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.అనంతరం డిప్యూటీస్పీకర్ డాక్టర్ రాంచందర్ నాయక్ ను గజమాలతో సత్కరించి, సన్మానించిన సభానిర్వాహకులు. ఈ కార్యక్రమంలో కురవి మండల పార్టీ అధ్యక్షులు శ్రీ అంబటి వీరభద్రం గౌడ్ , సిరోల్ మండల పార్టీ అధ్యక్షులు శ్రీ కొండపల్లి కరుణాకర్ రెడ్డి ,డిఇఓ శ్రీ రవీందర్ రెడ్డి ,ఎంఈఓ శ్రీ లచ్చిరామ్ నాయక్ , గ్రామ పార్టీ అధ్యక్షుడు శ్రీ మలిశెటి వేణు ,పాఠశాల ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఇటువంటి సత్కార్యాలు గ్రామాభివృద్ధికి మార్గదర్శకంగా నిలుస్తాయని ప్రజల అభిప్రాయం దాత నాగేశ్వర్ గౌడ్ అందించిన ఈ విరాళం పాఠశాల విద్యార్థులపై మంచి ప్రభావం చూపుతుందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

## సీజనల్ వ్యాధులపై విద్యార్థులకు అవగాహన

- ఎగ్జిబిషన్ ప్రదర్శనతో దోమల రకాలపై విద్యార్థులకు అవగాహన
- శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కాప్రా సర్కిల్ డిసి జగన్





**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,జూన్ 27,(పిసిడబ్ల్యూ న్యూస్):** సీజనల్ వ్యాధులపై కుషాయిగూడ ప్రాంగణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన సీజనల్ వ్యాధుల సదస్సు శుక్రవారం ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాప్రా సర్కిల్ డిసి జగన్ విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ వర్షాకాలంలో వ్యాపిస్తున్న సీజనల్ వ్యాధులు డెంగ్యూ,మలేరియా,పై విద్యార్థులకు పలు సూచనలలో భాగంగా విద్యార్థుల ఉద్దేశించి మీ ఇంటి పరిసరాలలో వర్షాకాలంలో నీటి నిల్వలు ఉండకుండా చూసుకుంటూ మీ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నట్లయితే సీజనల్ వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు చేపట్టడంతోపాటు వ్యాధులు వ్యాపించకుండా చర్యలు చేపట్టిన వారు అవుతారని సూచించారు.ఈ కార్యక్రమానికి శ్రీ సరస్వతి విద్యాపీఠం మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు కాశి విశ్వనాథ్ ప్రధాన అతిథిగా విచ్చేసి ప్రసంగం అనంతరం కార్యక్రమానికి హాజరైన అధికారులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించి పుస్తకాలను అందజేయడం జరిగింది.కాప్రా సర్కిల్ సానిటేషన్ ఎస్ఎస్ సుదర్శన్ విద్యార్థులకు సనిటేషన్ పై అర్థమయ్యే విధంగా పాటతో విద్యార్థులను అలరించారు. కార్యక్రమంలో ఎగ్జిబిషన్లో ఏర్పాటుచేసిన దోమల నిలువల ఆవాసాలైన వస్తువుల తోపాటు సేకరించిన దోమల పై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమం అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాప్రా సర్కిల్ ఎంటమాలజి ఏఈ డి.రమేష్,శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాటశాల ప్రధానాచార్యలు రాధిక, ఎంటమాలజీ సూపర్ వైజార్ నరేందర్ రెడ్డి,శానిటేషన్ సూపర్ వైజార్ లక్ష్మి,పాఠశాల విద్యార్థినీ,విద్యార్థులు, ఉపాధ్యాయులు,ఎంటమాలజి ఇన్ సెట్ కలెక్టర్లు,తదితరులు పాల్గొన్నారు.

## గంగాధర బస్టాండ్ వృద్ధ మహిళ చోరీ కేసులో నిందితుడి అరెస్ట్



**గంగాధర జూన్ 27 (పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని మధురానగర్‌లోతేదీ 14/06/ 2025 రోజున మధురానగర్ బస్టాండ్ సమీపంలో నమిలిగుండపల్లి గ్రామం వేములవాడ మండలానికి చెందిన గోలి వజ్రమ్మ అనే 80 సంవత్సరాల వయసుగల వృద్ధురాలి వద్ద మాయ మాటలు చెప్పి నమ్మించి ఆమె దగ్గర నుండి బంగారం చోరీ చేసిన నిందితుడి ఆచూకీనీ పోలీసులు CC కెమెరాల సహాయంతో మరియు అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నిందితుడు మళ్ళీ గంగాధర బస్టాండ్ లో మరొక మహిళా దగ్గర బంగారం చోరీ చేసే ప్రయత్నం చేస్తుండగా పోలీసులు పట్టుకొని అరెస్టు చేయడం జరిగింది. అయితే నిందితుడునీ విచారించగా అతను గంగధారలో మాత్రమే కాకుండా బాన్సువాడ, నర్సంపేట లలో మరియు రాష్ట్రవ్యాప్తంగా 86 కేసులలో నిందితుడి గా ఉన్నట్లు గుర్తించడం జరిగింది .నిందితుని దగ్గర నుండి సుమారు నాలుగు తులాల బంగారం రికవరీ చేయడం జరిగింది. ఈ కేసు దర్యాప్తులో చొప్పదండి సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ కుమార్, CCS ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, గంగాధర ఎస్సై వంశీకృష్ణ, CCS సబ్ ఇన్స్పెక్టర్ నాగరాజు,మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## జగన్నాథ రథయాత్ర సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన బీఆర్ఎస్ నాయకుడు మాదిరి ప్రిథ్వీరాజ్





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 27(పిసిడబ్ల్యూ న్యూస్):** పటాన్‌చెరు నియోజకవర్గంలోని ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలో గల శ్రీ జగన్నాథ స్వామి దేవాలయంలో జగన్నాథ రథయాత్ర ఉత్సవాన్ని పురస్కరించుకుని బిఆర్ఎస్ పార్టి నాయకుడు మాదిరి ప్రిథ్వీరాజ్ స్వామి వారి దర్శనం చేసుకుని,ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,జగన్నాథ రథయాత్ర భారతీయ సాంస్కృతిక విలువలు మరియు భక్తి సంప్రదాయాలకు ప్రతీక. ఇది సమానత్వం, సామరస్యానికి నిలువెత్తు ఉదాహరణ. అన్ని వర్గాల ప్రజలు సమష్టిగా పాల్గొనడం ఈ ఉత్సవానికి ప్రత్యేకత. ఇలాంటి ఉత్సవాలు సమాజంలో ఐక్యతకు, సాన్నిహిత్యానికి మార్గదర్శకంగా నిలుస్తాయి అని పేర్కొన్నారు.

# గాంధీ ప్రతిష్టన్ గాంధీ ప్రతిష్ట గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ తెలంగాణ మహిళా యువజన రాష్ట్ర అధ్యక్షురాలుగా బొమ్మ ప్రవల్లిక నియామకం....

● రాష్ట్ర చైర్మన్ గున్న రాజేందర్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రం అందజేత..

● గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం స్థాపన కోసం కృషి చేస్తా.. బొమ్మ ప్రవల్లిక...





**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,జూన్ 27,(పిసిడబ్ల్యూ న్యూస్):**గాంధీ ప్రతిష్టన్ గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ తెలంగాణ యువజన విభాగం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా బొమ్మ ప్రవల్లిక ను నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేసిన గాంధీ ప్రతిష్టన్ గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చైర్మన్ గున్న రాజేందర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి యానాల ప్రభాకర్ రెడ్డి, యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు కలసాని సంజయ్ రెడ్డి లు హైదరాబాద్ నాంపల్లి గాంధీభవన్ లోనీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో బొమ్మ ప్రవల్లికను తెలంగాణ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులుగా నియమిస్తున్నట్లు చైర్మన్ గున్న రాజేందర్ రెడ్డి ప్రకటించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీ ప్రతిష్టన్ గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ కి ప్రపంచవ్యాప్తంగా 50 లక్షలకు పైగా అభిమాన గణం ఉన్నారని ఆయన పేర్కొన్నారు. భారతదేశ స్వాతంత్రం కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, గాంధీజీ దేశానికి చేసిన సేవలను ప్రపంచ, దేశ రాష్ట్రవ్యాప్తంగా చాటి చెప్పడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని ఆయన పేర్కొన్నారు. గాంధీజీ ఆనాడే మహిళలకు పెద్దపీట వేశాడని మహిళలకు 40 శాతానికి పైగా అవకాశం కల్పించిన ఘనత జాతిపిత గాంధీజీ దే అని గున్న రాజేందర్ రెడ్డి గుర్తు చేశారు తెలంగాణ రాష్ట్ర యువజన అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన బొమ్మ ప్రవల్లిక మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలలో గాంధీ ప్రతిష్టన్ గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, విశిష్టతను రాష్ట్రవ్యాప్తంగా విస్తృతపరిచి, గాంధీజీ చేసిన త్యాగాలను ప్రజలందరికీ విస్తృత పరుచుతానని పేర్కొన్నారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం తోని పల్లెలు పట్టణాలు అభివృద్ధి చెందుతాయి అన్న నినాదంతో తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో ప్రజలను చైతన్యపరిచి గాంధేయవాదాన్ని తీసుకెళ్లి గాంధీజీ కలలు కన్నా గ్రామ స్వరాజ్యాన్ని సాధించే దిశగా ముందుకు వెళ్తానని ప్రవల్లిక పేర్కొన్నారు. నాకు సహకరించిన పెద్దలు గున్న రాజేందర్ రెడ్డి, ప్రాణాల ప్రభాకర్ రెడ్డి, కలసాని సంజయ్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గాంధీ ప్రతిష్టన్ గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, స్టేట్ కోఆర్డినేటర్, ప్రభాకర్ గాంధారి, రాష్ట్ర అధికార ప్రతినిధి, రవితేజ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్ష కార్యవర్గ సభ్యులుగా లక్కాకుల వేణుగోపాల్, శశాంక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# స్వచ్ఛ హుజూరాబాద్ దిశగా ముందడుగు

- కాకతీయ కాలనీలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం

**హుజురాబాద్ జూన్ 27(పిసిడబ్ల్యూ న్యూస్):**నివాసయోగ్యమైన, స్థిరమైన, పర్యావరణ అనుకూల నగరంగా హుజూరాబాద్‌ను తీర్చిదిద్దే 100 రోజుల ప్రణాళికలో భాగంగా శుక్ర వారం పట్టణంలోని 7వ వార్డు కాకతీయ కాలనీలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా, కాలనీ రోడ్ల పక్కన పెరిగిన గడ్డి, చెత్తాచెదారాన్ని తొలగించారు. వర్షాల వల్ల వరద నీరు రోడ్లపైకి రాకుండా మురికి కాలువల్లో పేరుకుపోయిన మట్టిని, పూడికను తీసేశారు. రోడ్లకు అడ్డంగా వేసిన మొరం, ఇసుక కుప్పలను యంత్రాలతో తొలగించారు. అదేవిధంగా, స్థానిక మాంటేస్సరీ పాఠశాలలో విద్యార్థులకు తడి, పొడి చెత్తను వేరు చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించి, వాటిని పురపాలక సంఘ పారిశుద్ధ్య వాహనాలకు అందించాలని వారి తల్లిదండ్రులకు సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రశంసా పత్రాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాంటోస్సరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి, పురపాలక సంఘ అధికారి ఆర్. భూపాల్ రెడ్డి, సీనియర్ సహాయకులు జె. శ్రీకాంత్, జూనియర్ సహాయకులు రాజయ్య, వార్డు అధికారులు, పారిశుద్ధ్య సిబ్బంది సుధీర్, ప్రతాప రాజు, ఆరెల్లి రమేష్, టి. కుమారస్వామి, పి. అనిల్ కుమార్, కరుమల్ల స్వరూప, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షునికీ ఇల్లిచ్చాం...

● అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు

● అవకతవకలు అవాస్తవం

● రసమయి ఆరోపలను ఖండించిన మానకొండూర్ కాంగ్రెస్ నేతలు...



**మానకొండూర్,జూన్27(పీసీడబ్ల్యూ న్యూస్):**ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో ఎలాంటి అవకతవకలు జరగలేదని, పార్టీలకు అతీతంగానే అర్హులకు ఇళ్లు ఇచ్చామని మానకొండూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్ గౌడ్ అన్నారు. శుక్రవారం మానకొండూర్ మండల కేంద్రంలో వారు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రవీంద్రచారి, సంపత్ గౌడ్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల్లో బీఆర్ఎస్ పార్టీకి చెందిన కార్యకర్తలు ఉన్నారన్నారు. కొండపలకల గ్రామశాఖ బీఆర్ఎస్ అధ్యక్షునిగా కొనసాగుతున్న బొల్లం శ్రీనివాస్ గౌడ్ కు ఇందిరమ్మ ఇల్లు మంజూరైన విషయాన్ని వారు వెల్లడించారు. బీఆర్ఎస్ పార్టీ పట్ల కక్షపూరితంగా వ్యవహించి ఉంటే బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షునికి ఇల్లు మంజూరయ్యేదా అని వారు ప్రశ్నించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల్లో అన్ని పార్టీలకు చెందిన వారు ఉన్నారని వారు చెప్పారు. ఇప్పటికైనా రసమయి బాలకిషన్ వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని వారు సూచించారు. నోరుందని రసమయి ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే ప్రజలు అసహ్యించుకుంటారన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కట్టించి ఇవ్వలేని రసమయి కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తుంటే జీర్ణించుకోలేక అసత్యాలు ప్రచారం చేస్తున్నారని వారు విమర్శించారు. ఇళ్ల పేరిట లంచం తీసుకున్నట్టు నిరూపిస్తే ముక్కు నేలకు రాస్తామని వారు స్పష్టం చేశారు. అవినీతి గురించి మాట్లాడే నైతిక అర్హత బాలకిషన్ కు లేదన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రభుత్వ పథకాలను బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకే కట్టబెట్టిన విషయం మర్చిపోయా బాలకిషన్ అంటూ ఎద్దేవా చేశారు. గోచీ గొంగడి వేసుకొచ్చిన నీకు ఇన్ని ఆస్తులు ఎలా సంపాదించావో చెప్పాలని రవీంద్రచారి, సంపత్ గౌడ్ డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు చేసిన ఇసుక దందాలు, ఆక్రమణలు, అవినీతి,భూ బాగోతాలు నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసని గుర్తు చేశారు. అక్రమ సంపాదనపైన ఉన్న శ్రద్ధ నియోజకవర్గ అభివృద్ధిపై ఎప్పుడూ ఆయనకు లేదన్నారు. అందుకే నియోజకవర్గం అభివృద్ధికి దూరమైందని వారు పేర్కొన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నియోజకవర్గ అభివృద్ధికి నిస్వార్థంగా పని చేస్తున్నారని వారు గుర్తుచేశారు. ఇప్పటికైనా అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలని, లేనిపక్షంలో ప్రజలు తగిన శాస్తి చేస్తారని వారు హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, దూలం దేవేంద్ర, బుర్ర శ్రీకాంత్, కనకం అశోక్, కొండ్ర సురేష్, మడుపు ప్రేమ్ కుమార్, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, రామిడి తిరుపతి, సాయిరి దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా పూరి జగన్నాథ రథయాత్ర

● జగన్నాథుని రథయాత్ర ఊరేగింపులో పాల్గొన ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

● ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



**షాద్ నగర్, జూన్ 27(పిసిడబ్ల్యూ న్యూస్):** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణం లో ఆర్టీసీ కాలనీలో జరుగుతున్న పూరి జగన్నాథ యాత్ర సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమలలో పాల్గొన్న ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అదేవిదంగా జగన్నాథ్ స్వామి రథ చక్రాలకు పూజలు నిర్వహించి జగన్నాథ రథ యాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్, మాజీ కౌన్సిలర్ వెంకట్ రామ్ రెడ్డి,మాజీ సర్పంచ్ తాంద్ర విష్ణు వర్ధన్ రెడ్డి,మాజీ సర్పంచ్ శేఖర్ పంతులు, మాజీ సర్పంచ్ యరం శేఖర్ రెడ్డి,మాజీ ఎంపిటిసి రాంచందర్ బీఆర్ఎస్ నాయకులు బిక్షపతి,దినేష్ సాగర్,కాట సుధీర్, మధు పాల్గొన్నారు.

# శిలాఫలకాలపై ఉన్న మోజు ఇళ్లు కట్టించడంలో లేదు...

● రసమయి ఆరోపణలపై కాంగ్రెస్ నేతల ఆక్షేపణ...



**బెజ్జంకి,జూన్27(పీసీడబ్ల్యూ న్యూస్):**నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కట్టించి ఇవ్వడంలో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పూర్తిగా విఫలమయ్యారవి బెజ్జంకి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి విమర్శించారు. శుక్రవారం బెజ్జంకి మండల కేంద్రంలో ఆయన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రత్నాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు శిలాఫలకాలపై ఉన్న మోజు ఆ పనులు పూర్తి చేయించడంపై లేకుండా పోయిందని ఎద్దేవా చేశారు. మండలంలోని కొన్ని గ్రామాల్లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరిట శిలాఫలకాలు వేయించుకున్నారే తప్ప అక్కడ ఇళ్లు నిర్మించిన పాపాన పోలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిరుపేదలకు సొంతింటి కలను సాకారం చేస్తుంటే కంటగింపుతో రసమయి పేదలకు ఇళ్లు మంజూరు చేయడంపై విమర్శలు చేస్తున్నారన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు జరిగాయని, కాంగ్రెస్ పార్టీకి చెందిన వారికే ఇళ్లు మంజూరు చేసినట్టుగా రసమయి ఆరోపించడాన్ని రత్నాకర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. పేదలకు ఇళ్లు కట్టించి ఇవ్వడం చేతకాని బాలకిషన్ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు ఇళ్లు ఇస్తుంటే అడ్డుపడటం దుర్మార్గమని ఆయన నిందించారు. రసమయి ఆరోపణల్లో లేశమాత్రం కూడా వాస్తవం లేదని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారమే నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరైనట్టు వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మంచి పనులు చూసి ఓర్వలేని రసమయి బాలకిషన్ తప్పుడు ఆరోపణలు చేస్తూ ఎమ్మెల్యే కవ్వంపల్లిపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆయన విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రభుత్వ పథకాలను బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకే కట్టబెట్టిన విషయం మర్చిపోయి ఆ పార్టీ నేతలు నీతులు మాట్లాడటం దయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలని, లేనిపక్షంలో ప్రజలు తగిన బుద్ధిచెబుతారని ఆయన హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో బెజ్జంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, మండల కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు అక్కర వేణి పోచయ్య యాదవ్, బెజ్జంకి దేవస్థానం కమిటీ చైర్మన్ జిల్లా ప్రభాకర్ రావు,ఏఎంసి వైస్ చైర్మన్ చిలివేరు శ్రీనివాస్ రెడ్డి, పార్టీ నాయకులు రావుల నరసయ్య, జహంగీర్, గూడెల్లి శ్రీకాంత్, మచ్చ కుమార్, మధుసూదన్, బొనగం రమేష్, బండి వేణు, రొడ్డ మల్లేశం, బోనాల మల్లేశం, లింగం తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ కార్యక్రమం

**మహబూబాబాద్ జూన్ 27(పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్‌లోని బాలాజీ గార్డెన్ లో ఆత్మీయ సోదరుడు,పి ఆర్ టియు-టిఎస్ జిల్లా అద్యక్షులు సంకా బద్రీనా రాయణ ఉద్యోగ విరమణ సందర్భంగా వారు నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని నిండుమనసుతో కోరుకుంటూ ఉద్యోగ విరమణ అనంతరం కూడా ఉపాద్యాయ సమస్యల పరిష్కారం కోసం సమాజంలోని సమస్యలను సరిదిద్దడం కోసం ఇదే ఉద్యమస్ఫూర్తితో పనిచేయాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలియజేసిన పలువురు ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాలు, బంధుమిత్రులు ఈ కార్యక్రమంలో తెలంగాణ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రునాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్,ఉపాద్యాయ ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి,ఎమ్మెల్సీ రవీందర్ రావు, మాజీ ఎమ్మెల్యే భానోత్ శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# మాజీ మంత్రి హరీష్ రావ్‌కి మెమోరాండం అందించిన ఇస్నాపూర్ మున్సిపల్ ఆటో డ్రైవర్ల సంఘం సభ్యులు





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 27(పిసిడబ్ల్యూ న్యూస్):** గడీల శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి వర్యులు సిద్దిపేట శాసనసభ్యులు హరీష్ రావ్ నివాసంలో ఆయనను కలిసి మెమోరాండం అందించి తమ సమస్యలను విన్నవించుకున్న ఆటో కార్మికులు. 2024 లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఆటో కార్మికులకు ఏడాదికి 12,000/- రూపాయలను, ఇన్సూరెన్సు ఇస్తామని హామీ ఇచ్చి ఏడాదిన్నర కాలం గడుస్తున్నా వారు ఇచ్చిన హామీని అమలుచేయకపోవడం వలన కుటుంబ పోషణ, పిల్లల భవిష్యత్తుకు ఆధారం లేక అవస్థలు పడుతున్నామని ఆయనతో తమ కష్టాలను చెప్పుకున్నారు .ఆటో కార్మికుల తరపున కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించి తమకు ఇస్తామన్న జీవన భృతిని వెంటనే అమలుపరిచేలా చూడాలని వారు కోరారు. ఈ విషయంపై సానుకూలంగా స్పందించిన హరీష్ రావ్ తప్పకుండా ఆటో కార్మికుల సమస్యలను తీర్చే దిశగా ప్రభుత్వం మెడలు వంచి కార్మిక వ్యతిరేక కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలుపరిచేలా మీ పక్షాన పోరాడి సాధించుకుందాం అని వారికి ధైర్యాన్ని ఇచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ఆటో సంఘాలను ఏకం చేసి ప్రభుత్వం పై వత్తిడి తెచ్చేలా పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# ప్రతి శుక్రవారం "డ్రై డే"

● డెంగ్యూ, మలేరియా నివారణకు ప్రజలు సహకరించాలి..

● డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ డాక్టర్ చందు..





**హుజురాబాద్ జూన్ 27(పిసిడబ్ల్యూ న్యూస్):** కీటకజనిత వ్యాధులైన డెంగ్యూ, మలేరియా, పైలేరియా నివారణకు ప్రజలు తమ వంతు సహకారం అందించాలని డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ డాక్టర్ చందు పిలుపునిచ్చారు. "డ్రై డే ఫ్రైడే" కార్యక్రమంలో భాగంగా శుక్ర వారం ఆయన చెల్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా చెల్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ మధుకర్, జిల్లా ఆరోగ్య బోధకులు పంజాల ప్రతాప్, ఆశా కార్యకర్తలు, సూపర్వైజర్ సిబ్బందితో కలిసి డాక్టర్ చందు చెల్పూర్ గ్రామంలోని వీధుల్లో పర్యటించారు. ఇంటింటికీ తిరిగి పరిశీలించిన బృందం, ఇళ్ల ఆవరణలో నిర్లక్ష్యంగా వదిలేసిన టైర్లు, కొబ్బరి చిప్పలు, ఇతర వస్తువుల్లో నిల్వ ఉన్న నీటిని, అందులో పెరుగుతున్న దోమల లార్వాలను గృహ యజమానులకు చూపించారు. వెంటనే ఆ నీటిని పారబోయించి, కొబ్బరి చిప్పలు, టైర్లను తొలగించారు.ఈ సందర్భంగా డాక్టర్ చందు మాట్లాడుతూ, కీటకజనిత వ్యాధులైన డెంగ్యూ, మలేరియా, పైలేరియా గురించి ప్రజలందరికీ అవగాహన కల్పించాల్సిన ఆవశ్యక తను నొక్కి చెప్పారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతపాటించాలని, ఇళ్ల బయట నీరు నిలవకుండా చూసు కోవాలని సూచించారు. ప్రతి శుక్ర వారం "డ్రై డే" పాటించాలని, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది ఇంటింటికీ తిరిగి మురికి నీరు నిలవకుండా చూడాలని ఆదేశిం చారు. ఈ విషయంలో గ్రామ పంచాయతీ సిబ్బంది సహాయం తీసుకోవాలని కూడా ఆయన సూచించారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి ఆవరణలో కొబ్బరి చిప్పలు, టైర్లు, కొబ్బరి బోండాలు వంటివి నిల్వకుండా జాగ్రత్తలు తీసుకోవాల ని డాక్టర్ చందుపునరుద్ఘాటించారు.

## హుజురాబాద్‌లో మినీ స్టేడియం ఏర్పాటుకు మున్సిపల్ కమిషనర్‌తో బీజేపీ జిల్లా అధ్యక్షుడి చర్చలు



**హుజురాబాద్ జూన్ 27(పిసిడబ్ల్యూ న్యూస్):**హుజురాబాద్‌లో మినీ స్టేడియం ఏర్పాటుకు సంబంధించి బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి శుక్రవారం మున్సిపల్ కమిషనర్‌తో చర్చలు జరిపారు.కేంద్ర మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్‌కు మినీ స్టేడియం ఏర్పాటుకు సంబంధించి వినతిపత్రం సమర్పించిన అనంతరం ఈ చర్చలు జరిగాయి.కృష్ణారెడ్డి మున్సిపల్ కమిషనర్‌ను కలిసి స్టేడియం నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలు, పరిపాలనా అనుమతుల గురించి మాట్లాడారు. స్టేడియం కోసం ఇప్పటికే జిల్లా అధికారులకు, ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు కమిషనర్ కృష్ణారెడ్డికి తెలియజేశారు.ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ, హుజురాబాద్‌లో ప్రతిభావంతులైన క్రీడాకారులు ఉన్నప్పటికీ, సరైన మైదానం లేక ఇబ్బందులు పడుతున్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్ దృష్టికి తీసుకెళ్లామని, ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు. గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు మినీ స్టేడియం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి నెరవేర్చలేదని విమర్శించారు. హుజురాబాద్‌లో మినీ స్టేడియం ఏర్పాటుకు అనువైన ప్రాంతాలు ఉన్నాయని, కేంద్ర ప్రభుత్వ నిధులతో స్టేడియం నిర్మాణానికి మున్సిపల్ కమిషనర్ ప్రతిపాదనలు పంపడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు తూర్పాటి రాజు, జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు, జిల్లా కౌన్సిల్ మెంబర్ రావుల వేణు, సీనియర్ నాయకులు నల్ల సుమన్, కొలిపాక శ్రీనివాస్, యాంసాని శశిధర్, యాళ్ళ సంజీవరెడ్డి, అంకతి వాసు, బోరగాల సారయ్య, కొలిపాక వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## కూరపాటి వైద్యశాల, వైద్యుల సంఘం ఆధ్వర్యంలో మత్తుపదార్థాలకు దూరంగా ఉండండి

● ప్రదర్శనలో డాక్టర్ రమేష్ పిలుపు




**హుజురాబాద్ జూన్ 27(పిసిడబ్ల్యూ న్యూస్):**అంతర్జాతీయ మత్తుపదార్థాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని కూరపాటి వైద్యశాల మరి యు భారతీయ వైద్యుల సంఘం, హుజూరాబా ద్ శాఖ కలిసి శుక్రవారం హుజూరాబాద్‌లో పెద్ద ఎత్తున అవగాహన ప్రదర్శనను నిర్వహించాయి.వైద్యుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ సుధాకర్ జెండా ఊపి ఈ ప్రదర్శనను మొదలుపెట్టారు. హుజూరాబాద్‌లోని అయ్యప్ప స్వామి దేవాలయం నుండి ప్రారంభమైన ఈ ప్రదర్శన అంబేద్కర్ కూడలి వరకు సాగింది.ఈ సందర్భంగా డాక్టర్ కూరపాటి రమేష్ మాట్లాడుతూ, యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని, అవి ఆరోగ్యాన్ని, కుటుంబాన్ని నాశనం చేస్తాయని హెచ్చరించారు. మత్తుపదార్థాల వాడకాన్ని వ్యతిరేకించి, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని ఆయన యువతకు పిలుపునిచ్చారు. మత్తుపదార్థాల అక్రమ రవాణాను కూడా పూర్తిగా అరికట్టాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమం ద్వారా మత్తుపదార్థాల వల్ల వ్యక్తిగత, కుటుంబ, సామాజిక స్థాయిలో కలిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించడం ప్రధాన లక్ష్యం అని నిర్వాహకులు తెలిపారు. ఈ ప్రదర్శనలో వైద్యులు సుధాకర్, రామలింగారెడ్డి, విద్యాసాగర్, సురేష్, శ్రీకాంత్ రెడ్డి, సామాజిక కార్యకర్తలు, కూరపాటి వైద్యశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంటలో ప్రైవేట్ స్కూళ్ల ఆగడాలు

● బుక్‌స్టాల్స్‌తో కుమ్మక్కుపై ఏఐఎఫ్‌డీఎస్ ఆగ్రహం




**హుజురాబాద్ జూన్ 27(పిసిడబ్ల్యూ న్యూస్):**జమ్మికుంట పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు, బుక్‌స్టాల్స్ యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా ఫోరం ఫర్ డెమోక్రటిక్ స్టూడెంట్స్ (ఏఐఎఫ్‌డీఎస్) ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం శ్రీకాంత్ డిమాండ్ చేశారు. ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న పాఠశాలలు, బుక్‌స్టాల్స్‌పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆయన అన్నారు.జమ్మికుంట పట్టణంలో ఉన్న అన్ని ప్రైవేట్ స్కూళ్లు సిండికేట్‌గా ఏర్పడి, కొన్ని బుక్‌స్టాల్స్ యజమానులతో ఒప్పందాలు చేసుకున్నాయని శ్రీకాంత్ ఆరోపించారు. పాఠశాలలు తల్లిదండ్రులను నిర్దిష్ట బుక్‌స్టాల్స్‌కు పంపిస్తున్నాయని, అక్కడ పుస్తకాల ధరలు తక్కువగా ఉన్నప్పటికీ ఎక్కువ మొత్తంలో వసూలు చేస్తున్నారని తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే ఈ అక్రమాలు జరుగుతున్నాయని, దీనిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ విషయమై బుక్‌స్టాల్స్‌ను విజిట్ చేయాలని శ్రీకాంత్ మండల విద్యాధికారిని కోరారు. విద్యార్థులు, తల్లిదండ్రులపై పడుతున్న ఈ అదనపు భారాన్ని నివారించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఏఐఎఫ్‌డీఎస్ డిమాండ్ చేస్తోంది.

## హుజురాబాద్ ప్రభుత్వ కళాశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి: ఏఐఎస్ఎఫ్ డిమాండ్



**హుజురాబాద్ జూన్ 27(పిసిడబ్ల్యూ న్యూస్):**హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో తక్షణమే మౌలిక వసతులు కల్పించాలని, అలాగే మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని ఏఐఎస్ఎఫ్ (ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్) జిల్లా అధ్యక్షులు రామారపు వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యా వ్యాపారం చేస్తూ తల్లిదండ్రులను ఇబ్బందులకు గురిచేస్తున్న ప్రైవేటు కళాశాలలపై చర్యలు తీసుకోవాలని ఆయన హెచ్చరించారు.శుక్రవారం హుజురాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారపు వెంకటేష్ సందర్శించి, విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండల కార్యదర్శి రాంపెల్లి రోహిత్ అధ్యక్షతన జరిగిన ఏఐఎస్ఎఫ్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇంటర్ కళాశాలల్లో ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలను అభివృద్ధి పరిచేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రభుత్వ కళాశాలల్లో సైన్స్ విద్యార్థులకు ల్యాబ్స్, ఆధునిక కంప్యూటర్లు వంటి పరికరాలను అందుబాటులోకి తెచ్చి నాణ్యమైన విద్య అందించాలని, తద్వారా ప్రభుత్వ కళాశాలలు ప్రైవేటు కళాశాలలకు దీటుగా ఉండేలా చర్యలు తీసుకోవాలని వెంకటేష్ అన్నారు. విద్యార్థులు లేరనే సాకుతో 12 ఎస్సీ గురుకుల ఇంటర్ కళాశాలలను మూసివేసే నిర్ణయాన్ని ప్రభుత్వం మానుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.హుజురాబాద్‌లోని కొన్ని ప్రైవేటు పాఠశాలలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ, పాఠశాలలను వ్యాపార కేంద్రాలుగా మార్చాయని వెంకటేష్ ఆరోపించారు. తమ వద్దే పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, టై బెల్టులు వంటి వస్తువులు కొనాలని విద్యార్థులు, తల్లిదండ్రులపై ఒత్తిడి తెస్తున్నాయని, దీనిపై విద్యాశాఖ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు రాహుల్, గణేష్, పృథ్వీ, శ్రీకాంత్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# "నాడు మాటిచ్చాం... నేడు నెరవేర్చాం"

● ఇందిరమ్మ ఇల్లు మంజూరు

● పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు యేముల పుష్పలత






**హుజురాబాద్ జూన్ 27(పిసిడబ్ల్యూ న్యూస్):**"నాడు మాటిచ్చాం... నేడు నెరవేర్చాం" అంటూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పక్షాన నిలబడిందని హుజురాబాద్ పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు యేముల పుష్పలత అన్నారు. గత టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 13వ వార్డులో తీవ్ర వర్షాకాల ఇబ్బందులు ఎదుర్కొం టున్న నిరుపేద కుటుంబం రాసపల్లి స్వరూప రవి దంపతులకు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇందిరమ్మ పథకంలో ఇల్లు మంజూరు చేస్తామని ఇచ్చిన హామీని ఈ రోజు నెరవేర్చినట్లు ఆమె వెల్లడించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా అధ్యక్షులు, మానకొ ండూరు శాసనసభ్యులు డా. కవ్వంపల్లి సత్యనారాయణ, మరియు హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ఒడితెల ప్రణవ్ ఆదేశాల మేరకు ఈ ఇందిరమ్మ ఇల్లు మంజూరైందని పుష్పలత తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఒడితెల ప్రణవ్, యేముల పుష్పలతలకు తమ కృతజ్ఞతలు తెలిపారు. ఈ పథకం ద్వారా వారి సొంత ఇంటి కల నెరవేరిందని వారు ఆనందం వ్యక్తం



## గంజి శివజ్యోతికీ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందచేత

**యాదాద్రి జూన్ 27(పిసిడబ్ల్యూ న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలో శుక్రవారం రోజున మునుగోడు ముద్దుబిడ్డ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో కొయ్యలగూడెం వాస్తవ్యురాలు గంజి శివజ్యోతికి 51,000/- సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు లక్కారం కాంగ్రెస్ క్యాంప్ కార్యాలయంలో ఇవ్వడం జరిగింది. మును గోడు ఎన్నికల ఇన్చార్జ్ పబ్బు రాజు గౌడ్ , కాంగ్రెస్ చౌటుప్పల్ మండలం అధ్యక్షులు బోయ దేవేందర్ , చౌటుప్పల్ కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్ , కాంగ్రెస్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు భార్గవ్ , కొయ్యలగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు ఎర్రగుంట వెంకటేశం , కొయ్యలగూడెం కాంగ్రెస్ కన్వీనర్ మాచర్ల సంతోష్ కుమార్ , ఎర్రగుంట నరసింహ, ఏల మురళి, పొట్ట బత్తిని పురుషోత్తంలు పాల్గొన్నారు.

## పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజల మనిషి రాజన్న



**యాదాద్రి జూన్ 27(పిసిడబ్ల్యూ న్యూస్):**యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల పట్టణ కేంద్రంలోని తెలం గాణ గురుకుల పాఠశాల మరియు కళాశాలలో పదవీ విరమణ పొందినటివంటికొండూరు సరోజమ్మ గోపాల్ రెడ్డి ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవము కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు.

## ఆలేరు టీజేయు మండల అధ్యక్షుడిగా కూళ్ల సిద్దులు



**యాదాద్రి జూన్ 27(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ జర్నలిస్టు యూనియన్ ఆలేరు మండల అధ్యక్షుడిగా కూళ్ల సిద్దులుని ఏకగ్రీవంగా ఎన్నుకొని నియామక పత్రాన్ని అందజేసిన తెలంగాణ జర్నలిస్టు యూనియన్(టీజేయు) యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ షానూర్ బాబా. సిద్దులుకి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షుడు షానూర్ బాబా మాట్లాడుతూ జర్నలిస్టు సమస్యలపై టిజెయు పక్షాన నిరంతరం పోరాటం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమ ంలో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోడ నరేష్, జిల్లా ఉపాధ్యక్షులు వంగరి శివకుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు మహమ్మద్ నబీ తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ మండల కార్యదర్శిగా ఉట్కూరి నర్సింహ్మా మూడోసారి ఏకగ్రీవం



**యాదాద్రి జూన్ 27(పిసిడబ్ల్యూ న్యూస్):** రామన్నపేట మండలం భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) మండల కార్యదర్శిగా పట్టణానికి చెందిన ఊట్కూరి నరసింహ మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సహాయ కార్యదర్శిగా కళ్లెం రామచందర్ ను ఎన్నుకున్నారు. ఈ మేరకు గురువారం జరిగిన సీపీఐ 18వ మండల మహాసభ మండల కేంద్రంలోని మల్లికార్జున గార్డెన్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మండల కార్యదర్శి ఊట్కూరి నరసింహ మాట్లాడుతూ....నా ఎన్నికకు సహకరించిన జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు, జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, జిల్లా నాయకులకు, మండల నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని ప్రజా సమస్యల పైన పోరాడుతానని, ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలను అర్హులైన పేదవారికి అందేలా కృషి చేస్తానని తెలిపారు. అర్హులైన ప్రతి పేదవాడికి రేషన్ కార్డు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# అతి త్వరలో సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ల పనులకు శంకుస్థాపన

- నూతన పాంట్ల ఏర్పాటుతో చెరువులకు మహార్దశ
- తుది దశలో భూమి కేటాయింపులు
- సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 27(పిసిడబ్ల్యూ న్యూస్):** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమృత్ 2.0 పథకంలో భాగంగా పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ఏడు చెరువుల పరిధిలో 1100 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో వ్యయంతో చేపట్టనున్న సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్లకు కోసం భూమి కేటాయింపులు 90% పూర్తయ్యాయని అతి త్వరలో ప్లాంట్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం సాయంత్రం పటాన్చెరువు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జలమండలి ఎస్టిపి విభాగం అధికారులు, ఎమ్మార్వోలు, మున్సిపల్ కమిషనర్లతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ నూతన ఎస్టిపి ప్లాంట్లకు సంబంధించి ఎలాంటి వివాదాలకు తావు లేకుండా భూ కేటాయింపులు చేయడం జరిగిందని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని తిమ్మక్క చెరువు, మేళ్ల చెరువు, ఉసికే బావి, ఇక్రిసాట్, గండిగూడెం, బచ్చు గూడెం, అమీన్పూర్ పరిధిలోని చెరువుల సమీపంలో సీవేరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ల ఏర్పాటుకు 1100 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు. అమీన్పూర్ పరిధిలో ఏర్పాటు చేయనున్న ఎస్టిపి కోసం ప్రజలకు ఇబ్బంది తలెత్తకుండా స్థల కేటాయింపులు చేయబోతున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం 25 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 35 శాతం, 40% సంభందిత కాంట్రాక్టర్‌కు HYAM పద్ధతిలో నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్చెరు నియోజకవర్గంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా చెరువులు, కాలువలను మురుగు నీరు, కాలుష్యం బారి నుండి సంరక్షించుకోవడంలో ప్లాంట్ల ఏర్పాటు కీలక పాత్ర పోషించనుందని తెలిపారు. ఈ సమావేశంలో జలమండలి ఎస్టిపి విభాగం చీఫ్ జనరల్ మేనేజర్ పద్మజ, అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, జిన్నారం మాజీ జెడ్పిటిసి బాల్ రెడ్డి, తహసీల్దారులు,. మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం ములుగు ప్రజల రుణం తీర్చుకుంటాం

- అభివృద్ధి చేయడమే మా లక్ష్యం: మంత్రి సీతక్క





**ములుగు జిల్లా,జూన్ 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** ములుగు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ప్రజల రుణం తీర్చుకుంటామని అర్హులందరికీ కచ్చితంగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళాశిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు శుక్రవారం ములుగు మండల కేంద్రం నుండి జీవింతరావు పల్లి గ్రామం మీదుగా గణేష్ పల్లి వరకు మూడు కోట్ల యాభై లక్షల రూపాయలతో ఏర్పాటు చేయనున్న రోడ్డు విస్తరణ పనులు డివైడర్ సెంట్రల్ లైటింగ్ పనులను మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్ జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచంద్రలతో కలిసి శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం అర్హులైన పేదలందరికీ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని ఉద్దేశంతో మొదటి దఫాగా ప్రతి నియోజకవర్గానికి ఐదువేల ఇండ్లను కేటాయించి పనులు ప్రారంభించడం జరిగిందని ములుగు నియోజకవర్గానికి సంబంధిత మంత్రి మరో వెయ్యి ఇండ్లను అదనంగా కేటాయించనున్నారని వివరించారు ఎక్కడ అభివృద్ధి చెందని ప్రాంతాలను గుర్తించి దశలవారీగా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని ప్రతి గ్రామానికి రోడ్లు వేయడం రోడ్ల విస్తరణ పనులు చేపట్టడం ముఖ్యమంత్రి ఆదేశాలతో జరుగుతున్నాయని తెలిపారు తాము ఇచ్చిన హామీ మేరకు ములుగును మున్సిపాలిటీగా మల్లంపల్లి గ్రామాన్ని జేడి మల్లంపల్లిగా మండలం గా ఏర్పాటు చేశామని అన్నారు తాము అధికారికంగా ఆమోదం పొంది ఇచ్చిన హామీలను చూపిస్తున్నామని అన్నారు తాను ఎంపీ బలరాం నాయక్ కలిసి ఈ ప్రాంత ప్రజల రుణం తీర్చుకుంటామని జిల్లాను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయడానికి ప్రత్యేక నిధులను కేటాయి ంచడం జరిగిందని అన్నారు ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ తాను గతంలో కేంద్ర మంత్రిగా పనిచేసిన సమయంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని నేడు మంత్రి సీతక్కతో కలిసి అన్ని అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంపత్ పంచాయతీరాజ్ ఈఈ అజయ్ కుమార్ ప్రజా ప్రతినిధులు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు

# ప్రజల ఎజెండాను విస్మరిస్తున్న పాలకులు !

ప్రజల ఆకాంక్షలకోసం పోరాడుతాం...ప్రజల సమస్యలపై చిత్తశుద్ధితో పనిచేస్తామని ఏర్పడ్డ ప్రాంతీయ పార్టీలు లక్ష్యాలను విస్మరించాయి. అధికారం రాకముందు ఒకలా, వచ్చిన తరవాత మరోలా వ్యవహరించి ప్రజలకు గుదిబండగా మారాయి. అధికారాన్ని కుటుంబ వ్యక్తుల చేతుల్లో కేంద్రీకృతం అయ్యేలా చూశాయి. అరాచక పాలనతో పాటు, విపరీతంగా అవినీతికి పాల్పడ్డాయి. ఇవాళ ప్రజలు కాంగ్రెస్ వైపో, బీజేపీ వైపో మళ్లుతున్నారంటే అందుకు ప్రధాన కారణం ప్రాంతీయ పార్టీల నేతల అవినీతి వ్యవహారాలే అని చెప్పు కోవాల్సిందే. ఈ క్రమంలో బిజెపి తన విధానాలు మార్చుకుంటే తప్ప మరింతగా నిలబడలేదు. ప్రజల్లో ఆందరణ పొందలేదు. ఉమ్మడి ఎపిలో బిఆర్ఎస్, వైకాపాలు ప్రజలకు అరచేతిలో స్వర్గం చూపాయి. కానీ అప్పులు చేసి రాష్ట్రాలను కుప్ప చేసి వెళ్లాయి. ఇప్పుడు తెలంగాణలో కాంగ్రెస్ కూడా అప్పులపైనే కాలం వెళ్లదీస్తోంది. అప్పులు చేయకుండా ముందుకు అడుగు వేయలేని దుస్థితిలో రాష్ట్రాలు ఉన్నాయి. ఉచిత పథకాలు, పందేరాలతో రోజురోజుకు ఆర్థిక వ్యవస్థ క్షీణిస్తున్నా పట్టించుకోవడం లేదు. ఇదే పాలనగా, ఇదే అభివృద్ధిగా చూపుతున్నారు. మోడీ అవినీతి పాలన అంటూ బిజెపి ప్రచారం చేసుకుంటున్నా...ప్రజలకు ఒనగూరుతున్న ప్రయోజనాలు కానరావడం లేదు. నిత్యావసర ధరలు, నిరుద్యోగంపై చర్చించే దమ్ము లేదు. ఎన్‌డిఎ భాగస్వామ్య పార్టీలు ఇప్పుడు బలపడ్డా వారు కూడా మోడీ భజనలో తరించిపోతున్నారు. చంద్రబాబు, నితీశ్ కుమార్ ఈ కోవలోకి చెందినవారుగా చూడాలి. ఇకపోతే మోడీ తీసుకున్న కాంగ్రెస్ ముక్త భారత్ నినాదాం పేలవంగా మారింది. ప్రజలు మోడీ పిలుపునకు పెద్దగా స్పందించడం లేదు. ఎమర్జెన్సీ గురించి ఇంకా మాట్లాడాల్సిన అవసరం లేదు. అయితే ఆనాటి చీకటి రోజులు అంటూ ఉపన్యాసాలు గుప్పిస్తున్నారు. అందుకే మొన్నటి పార్టమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ వైపు కొందరు మొగ్గు చూపారు. దీంతో ఆ పార్టీ బలమైన విపక్షంగా ఎదగింది. పథకాలు, ప్రజల ప్రయోజనాలు పట్టించుకుంటే కాంగ్రెస్ ఎదిగే అవకాశం లేకుండా పోయేది. కేవలం మోడీ హామీలు నినాదాలుగా మారుతున్నాయి. విధానాలు అటకెక్కుతున్నాయి. బిజెపి కన్నా కాంగ్రెస్ మేలన్న వాదన మెల్లగా బలోపేతం కావడానికి పరిస్తితులే కారణమని గుర్తించాలి. ఎన్‌డిఎ మిత్రపక్షాల అండతో మోడీ గద్దెనెక్కారు. అయినా మోడీ తన విధానాలు మార్చుకోవడం లేదు. ఈ క్రమంలో ప్రాంతీయ పార్టీలు తేడా వస్తే మోడీని గద్దె దింపడానికి వెనకాడరని గుర్తించాలి. చంద్రబాబు గతంలో అలిగి కాంగ్రెస్ జెండా పట్టుకున్నారు. ఇలాంటి ఉదాహరణలు చాలా ఉన్నాయి. అందువల్ల మోడీ క్షేత్రస్థాయి సమస్యలపై దృష్టి సారించాలి. ఉదాహరణకు హైదరాబాద్ మెట్రో విస్తరణ, కంటోన్మెంట్‌లో రోడ్ల విస్తరణ వంటి విషయాల్లో ప్రజల అవసరాలను చూడాలి. ఇక్కడ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని ప్రజల సమస్యలను విస్మరిస్తే బిజెపికి కీడు జరగగలదు. స్థాని క బిజెపి నేతలు కూడా అభివృద్ధికి సంబంధించి పనుల విషయంలో కీలకంగా ఉండాలి. కేవలం డబుల్ ఇంజిన్ సర్కారే శరణ్యమని కబుర్లు చెప్పడం మానుకోవాలి. మరోవైపు ప్రాంతీయ పార్టీలకు దర్యాప్తు సంస్థల పనితీరు దేశంలో జీవన్మరణ సమస్యగా మారింది. వివిధ కేసులతో ఆయా పార్టీల నేతలను వేధిస్తున్న తీరు కారణంగా అవి ఉనికిని కోల్పోయే ప్రమాదంలో పడ్డాయి. ఆమ్ ఆద్మీ పార్టీని, ఆ పార్టీ అధినేత ముఖ్యమంత్రి కేజీవ్రాల్‌ను తుదముట్టించడం కోసం బీజేపీ చేయని ప్రయత్నమంటూ లేదు. కేజ్రీవాల్ తన రాజకీయ అస్తిత్వం కోసం పోరాడుతున్న వేళ గుజరాత్ అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో ఓ స్థానం గెలవడం ఆశ్చర్యం కలిగించక మానదు. ప్రస్తు పరిస్థితుల్లో ప్రాంతీయ పార్టీలు బలహీనపడితే వాటి స్థానంలో బలపడేందుకు కాంగ్రెస్‌కే ఎక్కువ ఆస్కారం ఉన్నది. ఎందుకంటే కాంగ్రెస్ ఓటు బ్యాంకునే ప్రాంతీయ పార్టీలు అధికంగా కొల్లగొట్టాయి. బీజేపీ క్రియాశీలకంగా మారడానికి ముందే ప్రజలు కాంగ్రెస్ పట్ల వ్యతిరేకతతో ప్రాంతీయ పార్టీలను ఆదరించారు. ఇవాళ దేశంలో ఉన్న అనేక ప్రాంతీయ పార్టీల పుట్టుకకు కాంగ్రెస్ అనుసరించిన విధానాలే కారణం. ఇప్పుడు మోదీ కూడా ప్రాంతీయ పార్టీలను బలహీనపరిస్తే చివరకు ప్రధాన పోటీ




మళ్లీ బీజేపీ, కాంగ్రెస్‌లకే పరిమితం కావడం ఖాయం. లేదా ప్రాంతీయ పార్టీలన్నీ కాంగ్రెస్ గొడుగు కిందకు చేరి బలంగా మారుతాయి. ఏమైనా అటు బీజేపీ, ఇటు కాంగ్రెస్ మధ్య ప్రాంతీయ పార్టీలు నలిగిపోయే పరిస్థితి పలు రాష్ట్రాల్లో కనిపిస్తోంది. బిజెపి పనితీరు సక్రమంగా లేకపోవడం వల్లనే కర్నాటక, తెలంగాణలో ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరించారు. కర్నాకటలో బిజెపి కరప్షన్ కారణంగా ప్రజలను దూరం చేసుకుంది. తెలంగాణలో కెసిఆర్ అహంకారాన్ని అణచివేసేందుకు ప్రజలు కాంగ్రెస్‌ను ఎంచుకున్నారు. కర్ణాటకలో బీజేపీ ఘోరపరాజయం చెందిన తర్వాత దక్షిణాది రాష్ట్రాల్లో బీజేపీకి అవకాశం లేకుండా పోతు న్నది. ఇదంతా స్వయంకృతమని తెలంగాణ నిరూపించింది. కర్ణాటకతో పాటు హిమాచల్‌లో కూడా కాంగ్రెస్ అధికారంలోకి రాగలిగింది. తర వాత తెలంగాణలోనూ కాంగ్రెస్ పాగా వేసింది. ఆంధ్రప్రదేశ్ లో టిడిపి, జనసేన కారణంగగా బిజెపి నిలదొక్కుకో గలిగింది. సొంతంగా ఇప్పుడు పోటీ చేసినా ఆ పార్టీకి ఒక్కసీటు కూడా రాదు. కర్ణాటకలో అంతరించిపోయే స్థితిలో జనతాదళ్ (ఎస్) బీజేపీతో చేతులు కలిపింది. నిజానికి కాంగ్రెస్ పార్టీ కంటే మోదీ ప్రాంతీయ పార్టీలను అణిచివేయడంపైనే అధికదృష్టి సారిస్తున్నారే మోనని ఒకరకంగా అనిపిస్తోంది. ఈడీ, సీబీఐలను ప్రయోగించి మహారాష్ట్రలో నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ, శివసేనలను చీల్చగలిగింది. పంజాబ్‌లో అకాలీదళ్‌ను దెబ్బతీసింది. బిహార్‌లో లోక్ జనశక్తిని ముక్కలు చేసింది. నితీశ్ కుమార్‌కు పొమ్మనకుండా పొగపెట్టి పంపించింది. తరవాత మళ్లీ దారికి తెచ్చుకుంది. ఉత్తరప్రదేశ్‌లో మాయావతి నేతృత్వంలోని బీఎస్పీని బీజేపీ నిర్వీర్యం చేసింది. ఒడిషాలో నవీన్ పట్నాయక్‌ను దెబ్బతీసారు. ఈ క్రమంలో ప్రజలకు మేలు చేసే విధంగా పాలనా తీరు మారాల్సి ఉంది. ప్రంతీయ పార్టీలకయినా, కాంగ్రెస్, బిజెపిలకయినా ఇదే వర్తిస్తుంది. ఇది గమనించని రోజు ఏ పార్టీ అయినా ప్రజాగ్రహానికి గురికాక తప్పదు.









# క్రీడా సంఘాలను ప్రోత్సహిస్తాం

- తెలంగాణలో చెస్‌కు ఎంతో ఆదరణ
- స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి

**హైదరాబాద్, జూన్ 27(పిసిడబ్ల్యూ న్యూస్):** క్రీడాభివృది దోహదపడుతూ వివిధ కార్యక్రమాలను నిర్వహించే క్రీడా సంఘాలను ప్రోత్సహిస్తామని తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ యువసేన రెడ్డి అన్నారు . గురువారం ఎల్బీ ఇండోర్ స్టేడియంలో జరిగిన ఆల్ ఇండియా టుడే ర్యాంకింగ్ ఓపెన్ చెస్ టోర్నమెంట్ ను ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా శివసేన రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో క్రీడాభివృద్ధి కోసం కృషి చేస్తున్న వివిధ క్రీడ సంఘాలు చేపట్టే కార్యక్రమాలను స్పోర్ట్స్ అథారిటీ ప్రోత్సహిస్తుందని తెలపారు.వివిధ క్రీడా సంఘాలు నిర్వహించి క్రీడా పోటీలు ఔత్సాహిక క్రీడాకారుల ప్రతిభను వెలుగులకి తీసుకోరావడానికి ఎంతో ఉపయోగపడు తాయని ఆయన తెలిపారు. తెలంగాణ చెస్ అసోసియేషన్ నిర్వరమంగా ఎన్నో టోర్నమెంట్లు నిర్వహిస్తూ ఎంతో మంది చదరంగా క్రీడాకారులను వెలుగులోకి తెస్తుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన ద్రోణాచార్య అవార్డు గ్రహీత కోనేరు అశోక్ తో కలిసి చేస్తూ ఆడి పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అర్జున అవార్డు గ్రహీత అనూప్ కుమార్ యమా, స్వాన్ ఎన్విరన్మెంట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ చదలవాడ విజయ్ కుమార్, అధ్యక్షులు రెడ్డి లక్ష్మి, జనరల్ సెక్రెటరీ జయచంద్ర, కోశాధికారి పుణ్యవతి, వైస్ ప్రెసిడెంట్లు జనార్దన్, జాన్ సెక్రెటరీ బాసర ప్రభు, కృష్ణారెడ్డి, ఆల్ ఇండియా చెస్ ఫెడరేషన్ చెస్ ఇన్ స్కూల్స్ చైర్మన్ కే.ఎస్.ప్రసాద్, చీఫ్ ఆర్బిటర్ ఆర్ చంద్రమౌళి, శ్రీరామ్,సుంజయ్, శ్రీనివాస్, జగన్, సంతోష్, పాల్గొన్నారు. అనంతరం ఈ చదరంగ పోటీలలో 556 మంది చెస్ క్రీడాకారులు,ఇందులో 300 మంది అంతర్జాతీయ రేటింగ్ క్రీడాకారులు మరియు ఇద్దరు అంతర్జాతీయ మాస్టర్స్ , చదరంగా క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా: ఎమ్మెల్యే వీర్లపల్లి

**-15, 21వ వార్డుల్లో అభివృద్ధి పనులకు శ్రీకారం**



**షాద్ నగర్,జూన్ 27(పిసిడబ్ల్యూ న్యూస్):** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటీ పట్టణంలోని 15, 21వ వార్డులలో మున్సిపల్ సాధారణ నిధులు 25 లక్షల రూపాయల విలువ గల సిసి రోడ్డు పనులకు శుక్రవారం భూమి పూజ చేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పాలకుల చేతుల్లో అభివృద్ధికి నోచుకోని అన్ని ప్రాంతాలను యుద్ధ ప్రాతిపాదికన అభివృద్ధి చేయాలని ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. గతంలో కూడా ఎన్నికల ముందు,ఎన్నికల తరువాత పర్యటించిన క్రమంలో నా దృష్టికి వచ్చిన అంతర్గత రోడ్లు, సైడ్ డ్రైనేజీ, విద్యుత్తు సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.మున్సిపల్ కమిషనర్ సునీత, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం, స్థానిక కాంగ్రెస్ నాయకులు అగ్గనూర్ బస్వం, జుమద్ ఖాన్, మహమ్మద్ ఇబ్రహీం, రాజేందర్ రెడ్డి, అందే మోహన్ ముదిరాజ్, మహబూబ బేగం, కొప్పునూరి ప్రవీణ్, మురళీ మోహన్ (అప్పి), మన్నే రవి, జగదేశ్,వాసు, యదయ్య, మహబూబ్, బచ్చలి నరేష్, శ్రీహరి గౌడ్,శ్రీశైలం గౌడ్, బలరాజ్ గౌడ్, మాజీ కౌన్సిలర్ మెహముదా బేగం, కట్ట వెంకటేష్ గౌడ్, మాధువలు యాదవ్,మంగ అశోక్,రవితేజ, దిలీప్, లింగారెడ్డి గూడ అశోక్ తదితరులు పాల్గొన్నారు.